teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 372 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 16 మే 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## వీసీలు నియామకాలకు కేంద్ర ఎన్నికల సంఘం గ్రీన్ సిగ్నల్

కొత్త వీసీల కోసం యూనివర్సిటీలకు సెర్చ్ కమిటీలు రెండు మూడు రోజుల్లో సమావేశాలకు కసరత్తు




2లో..



### రాష్ట్ర వ్యాప్తంగా రైతు వ్యతిరేక చర్యలకు

# బీఆర్ఎస్ నిరసనలు

### నిరసన కార్యక్రమాల కొరకు కార్యకర్తలకు కేసీఆర్ పిలుపు

రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక చర్యలకు నిరసనగా గురువారం రాష్ట్ర వ్యాప్తంగా నియోజక వర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ కార్యకర్తలకు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపునిచ్చారు.

హైదరాబాద్, మే 15 (తీన్మార్ న్యూస్): పార్లమెంటు ఎన్నికలు ముగిసిన తెల్లారే వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తానని ప్రకటించిన కాంగ్రేస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి..ఇప్పుడు సన్న వడ్ల కు మాత్రమే బోనస్ ఇస్తామనడం రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి వంచించడం,మోసం చేయడం, దగా చేయడమే" నని కేసీఆర్ దుయ్యబట్టారు. రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వ రైతువ్యతిరేక విధానాలను

మిగతా 2 లో




# డెడ్ లైనుకు ముందే రుణమాఫీ..!

### ఛాలెంజ్‌ను నెరవేర్చుకునే పనిలో రేవంత్ రెడ్డి

### ఎఫ్ఆర్బీఎం పరిధిలోలోన్‌కు ప్రభుత్వం కసరత్తు

### రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సచివాలయంలో సమీక్ష



లోక్ సభ పోలింగ్ ముగియడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనపై ఫోకస్ పెట్టారు. ధాన్యం కొనుగోలు, వ్యవసాయం, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై బుధవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

హైదరాబాద్, మే 15 (తీన్మార్ న్యూస్): ఆగస్టు 15 లోపు రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో ఈ అంశంలో ఎలా ముందుకు వెళ్లామనే అంశంపై అధికారులతో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే వానాకాలంలో పంటల సాగు అంశంతో పాటు సాగునీటి రంగంలో ఇటీవల చోటు చేసుకున్న తాజా పరిణామాలపై అధికారులతో ముఖ్యమంత్రి చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ధాన్యం సేకరణ, రుణమాఫీకి కార్యాచరణ తదితర అంశాలపై

మిగతా 2 లో



## 2024- 25 పాఠ్య పుస్తకాలకై విద్యాశాఖ చర్యలు

### పునఃప్రారంభం సమయంలోనే అందించేందుకు కసరత్తు

హైదరాబాద్, మే 15 (తీన్మార్ న్యూస్): 2024- 25 విద్యా సంవత్సరానికి సంబంధించిన పుస్తకాలను పాఠశాలల పునఃప్రారంభం సమయంలోనే అందించేందుకు విద్యాశాఖ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా విడతల వారీగా జిల్లాలకు అవసరమైన పుస్తకాలు పంపిణీ చేస్తోంది. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాకు మొదటివిడతగా వచ్చిన పు స్తకాలను జిల్లా కేంద్రంలోని గోదాంలో భద్రపరిచారు.ఆలస్యమైతే ఒత్తిడి కొన్నేళ్లుగా సకాలంలో పాఠ్యపుస్తకాలు

మిగతా 2 లో




## పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు సీపీగెట్ నోటిఫికేషన్ విడుదల

### ఈనెల 20 నుంచి ప్రారంభంకానున్న రిజిస్ట్రేషన్లు

తెలంగాణ బ్యూరో, మే 15 (తీన్మార్ బ్యూరో): రాష్ట్రంలోని పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రెన్స్ టెస్ట్ (సీపీగెట్) నోటిఫికేషన్ బుధవారం విడుదల చేస్తున్నాం అని టీఎస్ సీపీజీఈటీ కన్వీనర్

మిగతా 2 లో

### అప్పు తప్పన్నట్లు చూపిన కాంగ్రెస్

## అప్పులు ఎందుకు చేస్తుంది

### కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కేటీఆర్



హైదరాబాద్, మే 15 (తీన్మార్ న్యూస్): అప్పు అనేదే తప్పు అన్నట్లు ప్రచారం చేసిన కాంగ్రెస్ ఇప్పుడు అప్పులు ఎందుకు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రెండు ముఖ్యమైన అంశాలు ప్రజల దృష్టికి తీసుకురావాలని ప్రెస్ మీట్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం రైతులను విస్మరించిందన్నారు. రైతులు

మిగతా 2 లో

### టీఎస్ ఆర్టీసీ బస్సుల్లో డ్రైవర్, కండక్టర్

# డ్యూటీలపై కీలక నిర్ణయాలు

### డ్రైవర్, కండక్టర్ డ్యూటీ ఒకరే చేసేలా టీఎస్ ఆర్టీసీ యోచన

### త్వరలో 2 వేల డ్రైవర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

### అధికారుల తుది నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం

తెలంగాణ బ్యూరో, మే 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో జిల్లాలు, ఇతర రాష్ట్రాలకు వెళ్లే సర్వీసుల్లో ఆర్టీసీ బస్సుల్లో డ్రైవర్, కండక్టర్ డ్యూటీ ఒకరే చేసేలా టీఎస్ ఆర్టీసీ నిర్ణయించినది. ప్రస్తుతం పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సులు మినహా మిగతా వాటికి డ్రైవర్లే టికెట్లు జారీ చేస్తున్నారు. కొన్ని నాన్ స్టాప్ సర్వీసుల్లో నిర్ధారిత పాయింట్ల వద్ద కండక్టర్లు బస్సు ఎక్కి టికెట్లు జారీ చేసి దిగిపోతున్నారు. ఇకముందు డ్రైవర్ జాబ్ లోకి వచ్చే వ్యక్తి కండక్టర్ డ్యూటీ చేయాల్సి ఉంటుంది. ఇందుకు డ్రైవర్ కం కండక్టర్ పేరుతో పోస్టులు భర్తీ చేసే యోచనలో ఆర్టీసీ ఉంది. దీనిపై తుది నిర్ణయం

మిగతా 2 లో





## లోక్ సభ ఓటింగ్ పాల్గొన్నది 2 కోట్ల 20లక్షల 24 వేలమంది

### ఎన్నికలకు దూరంగా ఒక కోటి 11లక్షల 91 వేలమంది ఓటర్లు

### ఎన్నికల సరళిపై తుది ఓటింగ్ శాతాన్ని ప్రకటించిన ఈసీ

హైదరాబాద్, మే 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల్లో భారీ సంఖ్యలో ఓటింగ్ శాతం నమోదు అయింది. ఎన్నికల సరళి పై పూర్తిస్థాయి కసరత్తు చేసిన ఎలక్షన్ కమిషన్ తుది ఓటింగ్ శాతాన్ని ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా 17 లోక్ సభ స్థానాలకుగాను 65.67% నమోదయింది అయితే 2019 లోక్ సభ ఎన్నికలతో పోలిస్తే మూడు శాతం అధికంగా నమోదు అయినట్లు ప్రకటించింది ఎలక్షన్ కమిషన్. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడు కోట్ల 32 లక్షల 16 వేల మంది



## ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై అన్నదాతలు ఆగ్రహం

నెల గడుస్తున్నా కొనుగోళ్లు లేవంటూ రైతుల రాస్తారోకో


కండ్ల ముందే పంటలు పాడవుతున్నదంటూ రైతులు ఆందోళన

యాదాద్రి భువనగిరి, మే 15 (తీన్మార్ న్యూస్): ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి, అప్పులు చేసి పంటలు పండిస్తే ప్రభుత్వం కొనుగోలు చేయక పోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై మండిపడుతున్నారు. కండ్ల ముందే పంటలు పాడవుతున్నా పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన రైతులు ఆందోళన బాటపడుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలను దిగ్బంధిస్తూ, రోడ్లపై బైఠాయిస్తూ తమ నిరసనను తెలుపుతున్నారు. తాజాగా యాదాద్రి భువనగిరి జిల్లాలో అన్నదాతలు ఆందోళన బాటపట్టారు. నెల గడుస్తున్నా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో

మిగతా 2 లో


## రాగల నాలుగు పాటు రాష్ట్రంలో వర్షాలు

### ఉరుములు, ఈదురుగాలులకు ఉన్నాయంటూ వాతావరణశాఖ వెల్లడి



## కొత్త సినిమాలు లేక మూతపడనున్న సినిమా థియేటర్లు

### మే 17వ రాష్ట్రవ్యాప్తంగా సింగిల్ స్క్రీన్ సినిమా హాళ్ల మూసివేత




## యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి దిశగా అడుగులు

### ట్రయల్ రన్ నిర్వహించిన పవర్ ప్లాంట్‌లో అధికారులు

తెలంగాణ బ్యూరో, మే 15 (తీన్మార్ న్యూస్): గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో చారిత్రక ఘటం ప్రారంభమైంది. పవర్ ప్లాంట్‌లో అధికారులు బుధవారం ట్రయల్ రన్ నిర్వహించారు. చివరి

మిగతా 2 లో



## మే 18న సమావేశం కానున్న తెలంగాణ కేబినేట్

### ఏపీ, తెలంగాణ మధ్య పెండింగ్ అంశాలపై చర్చించనున్న కేబినేట్

హైదరాబాద్, మే 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణ కేబినేట్ 2024 మే 18న సమావేశం కానుంది. ఏపీ, తెలంగాణ మధ్య పెండింగ్ అంశాలపై కేబినెట్ చర్చించనుంది. సమగ్ర నివేదిక తయారు చేయాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. అదేవిధంగా రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లపై కేబినెట్ చర్చించే అవకాశం ఉంది. జూన్ 2 తరువాత హైదరాబాద్ లో ఏపీకి కేటాయించిన భవనాలను అధీనంలోకి తీసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. ఉద్యోగుల బదిలీలు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్ సంస్థల బకాయిల వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. ఇక ధాన్యం కొనుగోలు, వ్యవసాయం, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులతో సచివాలయంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.

## రాష్ట్ర వ్యాప్తంగా రైతు వ్యతిరేక చర్యలకు బీఆర్ఎస్ నిరసనలు

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా అధినేత కేసీఆర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 90 శాతం రైతులు దొడ్డు వడ్లనే పండిస్తారు. ఈ విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇట్లా ఎట్లా ప్రకటిస్తది. అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం ద్వారా తెలంగాణ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి వంచించిందన్నారు. ఓట్లు దబ్బాలో పడంగనే కాంగ్రెస్ వాళ్లకు రైతుల అవసరం తీరింది. అందుకే నాలిక మల్లేసి ఎప్పటి మాదిరిగానే నయవంచనకు పూనుకున్నారు. ఇదే సన్న వడ్లకు మాత్రమే అనే మాట ఎన్నికలకు ముందు గనుక చెప్పింటే కాంగ్రెస్ పార్టీని రైతులు తుక్కు తుక్కు చేసేవాళ్లు. ఇప్పటికీ ప్రజలు ఆగ్రహంతోనే ఉన్నారు. రైతు బంధు ఇయ్యక, రైతు భరోసా ఇయ్యకుండా రైతాంగాన్ని అన్నిరకాలుగా కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నది. అందు కారణంగానే రైతాంగ హక్కులను హామీలను సాధించేందుకే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన చేపట్టింది. అని కేసీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు రైతులపక్షాన నిలబడి కొట్లాడాలని పిలుపునిచ్చారు. ఇప్పటికీ కొనుగోలు కేంద్రాల్లో వడ్లను కొనడానికి నిర్లక్ష్యం వహిస్తూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఏడిపిస్తూ గోస పుచ్చుకుంటున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర రైతాంగానికి భరోసా కల్పించేదిశగా నిరసన కార్యక్రమాలతో పాటు ప్రతిరోజూ వడ్ల కల్లాలకాడికి బిఆర్ఎస్ శ్రేణులు పోవాలని రైతులకు అండగా నిలవాలని బీఆర్ఎస్అధినేత పిలుపునిచ్చారు. రైతుల హక్కులను కాపాడేందుకు వారికి అండగా నిలిచేందుకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని అధినేత కేసీఆర్ పునరుద్ఘటించారు. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసన కార్యక్రమం, కాంగ్రెస్ ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక చర్యలకు నిరసనగా రాష్ట్ర వ్యాప్త నిరసనకు పిలుపు ఇచ్చారు కేసీఆర్.

## 2024- 25 విద్యా సం.కి పాఠ్య పుస్తకాలకై విద్యాశాఖ చర్యలు

మొదటి పేజీ తరువాయి

రాకపోవడం, వచ్చినవి కూడా విద్యార్థులకు సరిపోకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కరోనా సమయంలో కూడా పుస్తకాలు అందించడంలో తీవ్ర జాప్యం జరిగింది. పుస్తకాలు సకాలంలో అందకపోతే చిన్నారులతోపాటు సిలబస్ పూర్తి చేయాలనే ఒత్తిడి టీచర్లపైనా ఉంటుంది. పాఠశాలల పునఃప్రారంభం రోజే అన్ని తరగతుల టెక్స్‌బుక్స్ అందిస్తే ఉపయోగం ఉంటుందని ఉపాధ్యాయులు చెబుతున్నారు. దీంతో 2024- 25 విద్యా సంవత్సరానికి సంబంధించి పుస్తకాల పంపిణీ ప్రక్రియను మే నెలలోనే ప్రారంభించారు. జూన్‌లో బడులు తెరుకునే నాటిని పూర్తిస్థాయిలో అందించేందుకు ప్రణాళికలు రూపొందించారు. జిల్లాకు చేరుకున్న పుస్తకాలను ఆసిఫాబాద్ పట్టణంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లోని గోదాంలో భద్రపరుస్తున్నారు. మరోవైపు విద్యార్థులకు స్కూల్ యూనిఫాం కుట్టు బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించిన విషయం తెలిసిందే. యూనిఫాంలను సైతం విద్యార్థులకు సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

**4.78 లక్షల పుస్తకాలు అవసరం**

జిల్లా ప్రభుత్వం అన్ని యాజమాన్యాల కింద పని చేస్తున్న పాఠశాలలు మొత్తం 1076 ఉన్నాయి. ఇందులో పదో తరగతి వరకు దాదాపు 64,141 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఏప్రిల్ 24 నుంచి స్కూళ్లకు వేసవి సెలవులు ప్రకటించగా.. జూన్ 13న బడులు పునఃప్రారంభమవుతాయి.

విద్యా సంవత్సరం ప్రారంభమైతే కొత్త అడ్మిషన్లతో విద్యార్థుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా జిల్లాకు మొత్తం 4,78,076 పాఠ్యపుస్తకాలు అవసరమవుతాయని జిల్లా విద్యాశాఖ అధికారులు నివేదికలు సమర్పించారు.

ప్రస్తుతానికి మొదటి విడతగా 1,57,760 పుస్తకాలు, 70 వేల నోట్‌బుక్స్ జిల్లాకు చేరుకున్నాయి. 50 శాతానికి పైగా పుస్తకాలు జిల్లాకు చేరుకున్న తర్వాత డీఈవో ఆదేశాలతో ఎమ్మార్సీ కార్యాలయాలకు తరలిస్తారు. అక్కడి నుంచి మండలాల్లో పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులు తీసుకెళ్లాల్సి ఉంటుంది. కాగా.. ప్రతీ పాఠ్యపుస్తకంలో పార్ట్ 1, 2 అని రెండు భాగాలుగా ముద్రిస్తున్నారు. ఓ వైపు ఇంగ్లిష్, మరోవైపు తెలుగు మీడియంలో పాఠ్యాంశాలు ఉండేలా పుస్తకాలు ముద్రించారు.

**గోదాంలో భద్రపరుస్తున్నాం**

జిల్లాకు 1,57,760 పుస్తకాలతోపాటు 70వేల నోట్‌బుక్స్ చేరుకున్నాయి. వీటిని జిల్లా కేంద్రంలోని గోదాంలో భద్రపరుస్తున్నాం. ప్రస్తుతానికి పార్ట్- 1 పుస్తకాలు రాగా పార్ట్-2కు సంబంధించినవి సెప్టెంబర్‌లో వస్తాయి. గోదాం నుంచి మండలాలకు, అక్కడి నుంచి పాఠశాలలకు సరఫరా చేస్తాం. విద్యార్థులకు సకాలంలో పుస్తకాలు అందితే వారిపై ఎలాంటి ఒత్తిడి ఉండదు. విద్యార్థులకు బడుల పునఃప్రారంభం రోజు పుస్తకాలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. పుస్తకాలు పక్కదారి పట్టకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటాం.

## వీసీలు నియామకాలకు కేంద్ర ఎన్నికల సంఘం గ్రీన్ సిగ్నల్

తెలంగాణ బ్యూరో, మే 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణలోని యూనివర్సిటీలకు కొత్త వీసీలు నియమించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కొత్త వీసీల కోసం 10 యూనివర్సిటీలకు సెర్చ్ కమిటీ నియమించింది సర్కార్. రెండు మూడు రోజుల్లో సమావేశాలకు కసరత్తు చేస్తున్నారు. వారంపదిరోజుల్లో కొత్త వీసీలను నియమించేలా ఏర్పాట్లు చేస్తోంది రేవంత్ సర్కార్. రాష్ట్రంలో 16 వర్సిటీలు ఉన్నాయి. వీటిలో బీఆర్అంబేద్కర్, ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, శాతవాహన, పొట్టి శ్రీరాములు తెలుగు, మహాత్మాగాంధీ, జేఎన్టీయూ, జేఎన్ఎఫ్ఏయూ వర్సిటీల వీసీల పదవీ కాలం ఈ ఏడాది మేతో ముగిసింది.

**యూనివర్సిటీ వారిగా దరఖాస్తులు**

ఉస్మానియా : 193, కాకతీయ : 149, పాలమూరు : 159, శాతవాహన : 158, మహాత్మాగాంధీ : 15, బీఆర్ అంబేద్కర్ : 208, పొట్టి శ్రీరాములు తెలుగు : 66 జేఎన్టీయూ : 106, జవహర్‌లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ : 51

## రాగల నాలుగు పాటు రాష్ట్రంలో వర్షాలు

హైదరాబాద్, మే 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో రాగల నాలుగు పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు సూచనలున్నాయని వివరించింది. గురువారం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్ సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తూ.. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయని చెప్పింది. శుక్రవారం రోజున ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే ఛాన్స్ ఉందని చెప్పింది. అలాగే, 19, 20న తేదీల్లోనూ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. ఇదిలా ఉండగా.. బుధవారం కుమ్రంభీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, కామారెడ్డి, నిజామాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షపాతం నమోదైంది.

# డెడ్ లైనుకు ముందే రుణమాఫీ..!

మొదటి పేజీ తరువాయి

సంబంధిత అధికారులతో కలిసి చర్చించారు.డెడ్ లైనుకు ముందే రుణమాఫీ చేసే ఆలోచనలో ఉన్నారు. ఛాలెంజ్‌ను నెరవేర్చుకునే పనిలో రేవంత్ రెడ్డి ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు నలభై ఏడు లక్షల మంది రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారు. ఇందుకోసం రూ. 32 వేల కోట్ల వరకు ప్రభుత్వానికి నిధులు అవసరమవుతాయి. త్వరలో రైతు సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్నారు. తద్వారా ఆర్బీఐ నిబంధలకు లోబడి ఎఫ్ఆర్బీఎం పరిధిలో లోన్ తీసుకొనేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. సాధ్యాసాధ్యాలపై బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో సీఎం సమావేశం నిర్వహిస్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే




రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. 2019 నుంచి రుణమాఫీ కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. కాగా బుధవారం నుంచి పరిపాలనపై దృష్టి పెడతానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (మంగళవారం) చిట్ చాట్‌లో తెలిపిన విషయం తెలిసిందే. రైతుల సమస్యలు, గిట్టుబాటు ధర పైనే ఎక్కువ ఫోకస్ ఉండే అవకాశం ఉంది. రైతు పండించే వాటిని రేషన్ షాపుల్లో అందించే ఆలోచన చేయనున్నారు. మిల్లర్లు మింగి కూసుంటాం అంటే చూస్తూ ఊరుకోనని రేవంత్ రెడ్డి హెచ్చరించిన విషయం తెలిసిందే. త్వరలో కొత్త రేషన్ కార్డులు ఇస్తామని వెల్లడించారు కూడా.. విద్యుత్ శాఖలో కొందరు కావాలని పవర్ కట్ చేస్తున్నారని, వారిపై చర్యలు ఉంటాయని రేవంత్ తెలిపారు. ఇప్పటి వరకు ఎన్నికలపై ఫోకస్ పెట్టిన సీఎం ఎన్నికలు అయిపోయాయి కాబట్టి నేటి నుంచి పరిపాలనపై పూర్తి స్థాయి చర్యలు ఉంటాయన్నారు.

## విడుదలైన టెట్ టెట్ హాల్ టికెట్లు

### మే 15 నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చని విద్యాశాఖ ప్రకటన

హైదరాబాద్, మే 15 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర విద్యాశాఖ టెట్ అభ్యర్థులకు గుడ్‌న్యూస్ చెప్పింది. టెట్ హాల్ టికెట్లను బుధవారం నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపింది. సంబంధిత వెబ్‌సైట్లలో హాల్ టికెట్లను ఉంచినట్లు అధికారులు తెలిపారు. ఇక ఈ నెల 20వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ వరకు టెట్ పరీక్షలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ పరీక్షను తొలిసారిగా కంప్యూటర్ బెస్ట్ పద్ధతిలో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పరీక్షలను రెండు షిఫ్టుల్లో నిర్వహించనున్నారు. ఈ సంవత్సరం టెట్ పరీక్షకు మొత్తం 2.86 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. తెలంగాణ టెట్ హాల్ టికెట్లు మే 15వ తేదీ నుంచి అందుబాటులోకి వచ్చాయి. https://tstet2024.aptonline.in/tstet/ వెబ్ సైట్ నుంచి వీటిని డౌన్లోడ్ చేసుకోవచ్చు. టెట్ కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వెబ్ సైట్ లోకి వెళ్లాలి. హోంపేజీలో కనిపించే డౌన్లోడ్ హాల్ టికెట్స్ 2024 ఆప్షన్ పై క్లిక్ చేయాలి. ఇక్కడ రిజిస్ట్రేషన్ తో పాటు పుట్టిన తేదీ వివరాలను ఎంట్రీ చేయాలి.

సబ్మిట్ బటన్ పై నొక్కితే మీ హాల్ టికెట్ డిస్ప్లే అవుతుంది. ప్రింట్ లేదా డౌన్లోడ్ అనే ఆప్షన్ పై నొక్కి హాల్ టికెట్ కాపీని పొందవచ్చు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లాలంటే హాల్ టికెట్ తప్పనిసరి. భవిష్యత్ అవసరాల రీత్యా భద్రంగా ఉంచుకోవటం మంచిది.




**తెలంగాణ టెట్ పరీక్ష షెడ్యూల్ - 2024**

- మే 20, 2024 - పేపర్ 2 - మ్యాథ్స్ అండ్ సైన్స్(సెషన్ - S1)
- మే 20, 2024 - పేపర్ 2 - మ్యాథ్స్ అండ్ సైన్స్(సెషన్ - S)
- మే 21, 2024 - పేపర్ 2 -మ్యాథ్స్ అండ్ సైన్స్(సెషన్ - S1)
- మే 21, 2024 - పేపర్ 2- మ్యాథ్స్ అండ్ సైన్స్(సెషన్ - S2)
- మే 22, 2024 - పేపర్ 2- మ్యాథ్స్ అండ్ సైన్స్(సెషన్ - S1)
- మే 22, 2024 - పేపర్ 2 -మ్యాథ్స్ అండ్ సైన్స్(సెషన్ - S2)
- మే 24, 2024 - పేపర్ 2 -సోషల్ స్టడీస్(మైనర్ మీడియం)(సెషన్ - S1)
- మే 24, 2024 - పేపర్ 2 -సోషల్ స్టడీస్ (సెషన్ - S2)
- మే 28 , 2024- పేపర్ 2 -సోషల్ స్టడీస్ (సెషన్ - S1)
- మే 28, 2024 - పేపర్ 2 -సోషల్ స్టడీస్ (సెషన్ -S2)
- మే 29, 2024 - పేపర్ 2 సోషల్ స్టడీస్ (సెషన్ - S1)
- మే 29, 2024 - పేపర్ 2- సోషల్ స్టడీస్ (సెషన్ - S2)
- మే 30 , 2024- పేపర్ 1 -(సెషన్ - S1)
- మే 30, 2024 - పేపర్ 1- (సెషన్ - S2)
- మే 31, 2024 - పేపర్ 1 -(సెషన్ - S1)
- మే 31, 2024 - పేపర్ 1 -(సెషన్ - S2)
- జూన్ 1 , 2024- పేపర్ 2- మ్యాథ్స్ అండ్ సైన్స్ (మైనర్ మీడియం)(సెషన్ - S1)
- జూన్ 1, 2024 - పేపర్ 1-(మైనర్ మీడియం) (సెషన్ - S2)
- జూన్ 2 , 2024- పేపర్ 1 -(సెషన్ - S1)
- జూన్ 2 , 2024- పేపర్ 1- (సెషన్ - S2).
- తెలంగాణలో నిర్వహించబోయే టెట్ పరీక్ష(TS TET Exams 2024) కోసం మొత్తం 2,83,441 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో పేపర్ 1 కోసం 99,210 మంచి నుంచి అప్లికేషన్లు రాగా... పేపర్-2(TET Paper 2)కు 1,84,231 మంది దరఖాస్తు చేశారు. మరోవైపు తెలంగాణ టెట్(TET)కు ప్రిపేర్ అయ్యే విద్యార్థుల కోసం విద్యాశాఖ ఉచితంగా మాక్ టెస్టులు రాసే అవకాశం కల్పించింది. ఈ మేరకు వెబ్ సైట్ లో ఆప్షన్ తీసుకొచ్చింది. https://schooledu.telangana.gov.in/ISMS/ వెబ్ సైట్ లోకి వెళ్లి ఈ పరీక్షలను రాసుకొవచ్చు.

## టీఎస్ ఆర్టీసీ బస్సుల్లో డ్రైవర్, కండక్టర్ డ్యూటీలపై కీలక నిర్ణయాలు

మొదటి పేజీ తరువాయి

తీసుకోవాల్సి ఉంది.

**ఆర్థిక భారాన్ని తగ్గించుకునేందుకు**

ప్రస్తుతం ఆర్టీసీ ఆర్థిక కష్టాల్లో ఉంది. సంస్థను బలోపేతం చేసేందుకు టికెటేతర ఆదాయంపై అధికారులు దృష్టి పెట్టారు. ఇప్పటికే లాజిస్టిక్ సర్వీసులు నిర్వహిస్తున్నారు. భవిష్యత్ లో జీతాల భారాన్ని తగ్గించుకోవాలంటే ప్రత్యేకంగా కండక్టర్ల రిక్రూట్ మెంట్ అవసరం లేదనే అభిప్రాయం కూడా ఉంది. మరోవైపు డ్రైవర్ పోస్టులకు ఉన్న కొరత కండక్టర్ పోస్టులకు లేదు. దీంతో ఆ పోస్టు పేరు మార్చాలని అధికారులు నిర్ణయించినట్టు సమాచారం. ప్రస్తుతం ఆర్టీసీలో ఇతర జిల్లాల సర్వీసుల్లో డ్రైవరే టికెట్‌లు జారీ చేసే పద్ధతి కొన్ని జిల్లాల్లో అమలవుతోంది. దీనిని పూర్తిస్థాయిలో అమలు చేయనున్నారు. ఇప్పటికే దేశంలోని పలు రాష్ట్రాల్లోనూ అమలులో ఉంది. ఆర్టీసీ కొత్త నియామకాల్లో భాగంగా 2వేలు డ్రైవర్ల పోస్టులే ఉన్నట్టు సమాచారం. మిగిలిన వెయ్యి పోస్టులు ఆఫీసులకు సంబంధించినవి ఉన్నాయని తెలిసింది.

**త్వరలో నోటిఫికేషన్**

ఆర్టీసీలో కొత్త డ్రైవర్ల పోస్టులకు నోటిఫికేషన్ త్వరలోనే నోటిఫికేషన్ ఇవ్వనున్నట్టు అందులో ఈ కొత్త పద్ధతిని తీసుకురానున్నట్టు సమాచారం. ప్రస్తుతం సర్కార్ లోక్ సభ ఎన్నికల బిజీలో ఉండగా పూర్తయిన తర్వాతనే నోటిఫికేషన్లు వచ్చే చాన్స్ ఉందని అధికారులు తెలిపారు. దాదాపు 3 వేల పోస్టులను భర్తీ చేసే చాన్స్ ఉంది. ఆర్టీసీ ప్రతిపాదిత ఫైల్ సీఎం పరిశీలనకు వెళ్లనుంది.

## కొత్త సినిమాలు లేక మూతపడనున్న సినిమా థియేటర్లు

హైదరాబాద్, మే 15 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ సినిమా థియేటర్లను మూసివేస్తున్నారు. అవును నిజం ఇది. మే 17వ తేదీ నుంచి హైదరాబాద్ సిటీతోపాటు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న సింగిల్ స్క్రీన్ సినిమా హాళ్లను మూసివేయనున్నట్లు ప్రకటించారు. యజమానులు. సహజంగా సమ్మర్. ఎండాకాలంలో బోలెడు సినిమాలు విడుదల అవుతుంటాయి. ఈసారి అందుకు భిన్నంగా ఈ సమ్మర్ హాలిడేస్ లో కొత్త సినిమాలు రిలీజ్ కాలేదు. దీనికి కారణం ఎన్నికలు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. దీంతో కొత్త సినిమాల విడుదలకు వాయిదా వేసుకున్నారు నిర్మాతలు. అంతే కాకుండా ఈ సారి సమ్మర్ టార్గెట్ గా చిన్నా చితక, పెద్ద సినిమాలు ఏవీ విడుదల కాలేదు. దీంతో సింగిల్ థియేటర్లలో సినిమాలు పడటం లేదు. కొన్ని సినిమాలను రీ రిలీజ్ చేసుకుంటూ, చిన్న సినిమాలను ఆడిస్తున్నారు థియేటర్ల యజమానులు. అయితే చిన్న సినిమాలకు ప్రేక్షకుల నుంచి ఆదరణ లభించటం లేదు. ఈ క్రమంలోనే థియేటర్ కరెంట్ ఛార్జీలు, మెయింటెనెన్స్ ఖర్చులు సైతం రాకపోవటం నష్టాలు వస్తుండటం మే నెలాఖరు వరకు కొత్త సినిమాలు విడుదల లేకపోవటంతో థియేటర్లు మూసివేయాలని నిర్ణయించారు యజమానులు. సింగిల్ స్క్రీన్ థియేటర్లు మూసివేస్తున్నారు సరే మరి మల్టీప్లెక్స్ సంగతి ఏంటీ అంటారా ఆ థియేటర్లలో తెలుగుతోపాటు హిందీ, ఇంగ్లీష్, హాలీవుడ్, ఇతర భాషా చిత్రాలు వేస్తుంటారు. దీంతో వాళ్లకు గిట్టుబాటు అవుతుంది. దీనికితోడు మరీ నష్టాలు వస్తున్నాయి అనుకుంటే కొన్ని స్క్రీన్స్ క్లోజ్ చేస్తారు. దీంతో వాళ్లకు ఇబ్బంది ఉండదు. సింగిల్ స్క్రీన్ థియేటర్లకు అలా కాదు కదా అందుకే వాటిని మూసివేస్తున్నారు.

## యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి దిశగా అడుగులు

మొదటి పేజీ తరువాయి

దశకు చేరుకున్న ప్లాంట్ పనులతో రెండు యూనిట్లలో ఫేజ్ -1 కింద టీఎస్ జెన్కో విజయవంతంగా ట్రయల్ రన్ నిర్వహించి విద్యుత్ ఉత్పత్తి దిశగా అడుగులు వేసింది. త్వరలో దశలవారీగా విద్యుత్ ఉత్పత్తిని చేపట్టి గ్రిడ్‌కు అనుసంధానం చేయనున్నారు. ఈ ఏడాది డిసెంబర్‌లోగా మూడు యూనిట్లలో పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసే లక్ష్యంతో అధికారులు పనులను యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నారు. ఇందులో భాగంగానే మొదటి, రెండవ యూనిట్లలోని యాక్సిలరీ బాయిలరల్లో లైట్ అప్ చేసి ట్రయల్ రన్ నిర్వహించారు. బొగ్గుకు ప్రత్యామ్నాయంగా ఇంధనాన్ని ఉపయోగించి అధికారులు ట్రయల్ రన్ విజయవంతంగా నిర్వహించారు. 275 మీటర్ల ఎత్తు గల చిమ్నీ ద్వారా వాయును విడుదల చేశారు. ట్రయల్ రన్ లో భాగంగా ప్రాథమిక పరీక్షలను పూర్తి చేసినట్లు జెన్కో అధికారులు చెబుతున్నారు. ఈ ట్రయల్ రన్ లో టీఎస్ జెన్కో సిఎండి రిజ్వి పాల్గొన్నారు. ఇది ఇలా ఉంటే, నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద 2015లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం యాదాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టింది. నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో నిర్మాణాన్ని తెలంగాణ జెన్కో చేపట్టింది. ఒక్కో యూనిట్లో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కానుంది. పవర్ ప్లాంట్ నిర్మాణం అనుకున్న గడువుకన్నా రెండేళ్లు ఎక్కువ కావడంతో అంచనా వ్యయం రూ.29,500 కోట్ల నుంచి రూ.34,500 కోట్లకు పెరిగింది. తాజాగా పవర్ ప్లాంట్ అంచనా వ్యయం రూ.50 వేల కోట్లకు చేరింది. యాదాద్రి పవర్ ప్లాంట్ రెండో దశ నిర్మాణంలో పర్యావరణ ఉల్లంఘనలో జరిగాయని రెండు స్వచ్ఛంద సంస్థలు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కి ఫిర్యాదు చేశాయి. దీంతో ఎన్జీటి యాదాద్రి పవర్ ప్లాంట్ రెండో దశ నిర్మాణానికి పర్యావరణ అనుమతులను నిలిపివేసింది. దీంతో ప్లాంట్ నిర్మాణ పనులు 90 శాతం పూర్తయినప్పటికీ విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం లేకుండా పోయింది. దీంతో రాష్ట్ర అధికారులు గత ఏడాది నవంబర్ 8న మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ జరిపి పర్యావరణ అనుమతుల కోసం ప్రతిపాదనలను కేంద్రానికి పంపారు. వీటిని పరిశీలించిన నిపుణుల మదింపు కమిటీ ప్లాంటు రెండో దశ నిర్మాణానికి అనుమతులను సిఫార్సులను చేసింది. కొన్ని షరతులతో కూడిన అనుమతిని పర్యావరణ శాఖ మంజూరు చేసింది.

దీంతో పవర్ ప్లాంట్ పనులను జన్‌కో అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టారు. విద్యుత్ ఉత్పత్తికి ఏటా అవసరమయ్యే 3.5 టీఎంసీల నీటిని టెయిల్ పాండ్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ నుంచి తరలించేందుకు 22 కిలోమీటర్ల మేర చేపట్టిన పైపు లైన్ పనులు, రిజర్వాయర్ నిర్మాణ పనులు కూడా పూర్తయ్యాయి. విద్యుత్ ఉత్పత్తికి కావలసిన బొగ్గును దామరచర్ల మండలం విష్ణుపురం రైల్వేస్టేషన్ నుంచి యాదాద్రి థర్మల్ ప్లాంట్ వరకు 8.5 కిలోమీటర్ల మేర రైల్వేలైన్ కూడా నిర్మిస్తున్నారు. హైటెన్షన్ విద్యుత్‌లైన్ టవర్ల నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయి.

## అప్పు తప్పన్నట్లు చూపిన కాంగ్రెస్ అప్పులు ఎందుకు చేస్తుంది

మొదటి పేజీ తరువాయి

కష్టాల కడగండ్లలో ఉన్నారు.. ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. దైనియమైన పరిస్థితుల్లో రైతులు ఉన్నారని తెలిపారు. ధాన్యం కొనుగోలు లు స్తంభించిపోయాయని అన్నారు. పర్యవేక్షించే వ్యవస్థ లేదన్నారు. కామారెడ్డి లో రైతులు రోడ్లు ఎక్కరని తెలిపారు. హమాలీ లా కొరత ఉందన్నారు. ఎన్నికలు ముగిశాయి కాబట్టి ఇప్పటికైనా ధాన్యం కొనుగోలు మీద దృష్టి పెట్టాలని సూచించారు. తరుగు లేకుండా రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఒక్క దగ్గర కాదు చాలా చోట్ల ఇదే పరిస్థితి అన్నారు. రైతులు ఆందోళనలో ధర్నాలు చేస్తున్నారని తెలిపారు. ఇరువై ఐదు,ముప్పై రోజులుగా ధాన్యం తీసుకు వచ్చిన కొనుగోలు చేయడం లేదన్నారు. తడిసిన దాన్యం,తరుగు లేకుండా %ఖీజ×% ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వం దిగి వచ్చేంత వరకు.. క్వింటాల్ కి బోనస్.. రుణమాఫీ అయ్యేంత వరకు మేము రైతుల వెంట ఉంటామన్నారు. అవసరం అయితే రైతుల కోసం ధర్నాలు, దీక్షలు నిర్వహిస్తాం..రోడ్ల మీదకు వస్తామన్నారు.

## లోక్ సభ ఓటింగ్ పాల్గొన్నది 2 కోట్ల 20లక్షల 24 వేలమంది

మొదటి పేజీ తరువాయి

ఓటర్లు ఉంటే, ఎన్నికల్లో రెండు కోట్ల 20 లక్షల 24 వేల మంది పాల్గొన్నట్లు తెలిపారు. ఈ ఓటింగ్ శాతమే 66.3 గా నమోదు అయిందని పేర్కొన్నారు. రెండు కోట్ల 20 లక్షల 24 వేల ఓటర్లలో రెండు కోట్ల 18 లక్షల 14 వేల మంది 35వేల పోలింగ్ కేంద్రాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, మిగిలిన రెండు లక్షల పదివేల మంది పోస్టల్ బ్యాలెట్ హోం వోటింగ్ ద్వారా వినియోగించుకున్నారని వివరించింది. ఈ రెండు లక్షల పదివేల మందిలో 1,89,000 మంది ఓటర్లు ప్రభుత్వ ఉద్యోగులు కాగా, 21,680 మంది వృద్ధులు హోమ్ ఓటింగ్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు పేర్కొన్నారు ఎన్నికల అధికారులు. అత్యధికంగా భువనగిరి పార్లమెంటు స్థానంలో 76.78 శాతం నమోదు కాగా అత్యల్పంగా హైదరాబాద్ పార్లమెంటు పరిధిలో 48.48 నమోదు అయింది. ఆదిలాబాద్ 74.03 శాతం, పెద్దపల్లి 67.87, కరీంనగర్ 72.54 శాతం పోలింగ్ నిజామాబాద్ 71.92, జహీరాబాద్ 74.63, మెదక్ 75.09 శాతం పోలింగ్ మల్కాజ్‌గిరి 50.78, సికింద్రాబాద్ 49.04, శాతం పోలింగ్ చేవెళ్ల 56.50, మహబూబ్‌నగర్ 72.43, నాగర్‌కర్నూల్ 69.46 శాతం పోలింగ్ నల్గొండ 74.02, వరంగల్ 68.86 శాతం పోలింగ్ మహబూబాబాద్ 71.85, ఖమ్మం 76.09 శాతం పోలింగ్ నమోదు అయినట్లు లెక్కలు విడుదల చేసింది ఎలక్షన్ కమిషన్. ఇక రికార్డు స్థాయిలో మెదక్ పార్లమెంట్ లోని నర్సాపూర్ అసెంబ్లీ సెగ్మెంట్లో 84.25 ఓటింగ్ శాతం నమోదు కాగా, అత్యల్పంగా హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలోని మలక్పేట్ అసెంబ్లీ సెగ్మెంట్లో 42. 76 శాతం నమోదు అయింది. ఏ విధంగా మల్కాజిగిరి పార్లమెంటు పరిధిలో మేడ్చల్ అసెంబ్లీ సెగ్మెంట్లో 3,85,149 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా, అత్యల్పంగా మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలోని భద్రాచలం అసెంబ్లీ సెగ్మెంట్లో 1,05,383 మంది ఓటర్లు మాత్రమే ఇళ్లలోంచి బయటకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం రాష్ట్రవ్యాప్తంగా మూడు కోట్ల 32 లక్షల మంది ఓటర్లు ఉంటే ఈ ఎన్నికలకు దూరంగా ఒక కోటి 11 లక్షల 91 వేల మంది ఓటర్లు ఉన్నారు. కోటి12 లక్షల మంది పోలింగ్‌కు దూరంగా ఉన్నా గతంతో పోల్చితే మూడు శాతం పోలింగ్ పెరిగిందన్నారు ఎన్నికల అధికారులు. రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైనటువంటి ఎండలు ఇతర సమస్యలు ఉన్నప్పటికీ ఉద్యోగులు పడ్డ కష్టానికి ప్రతిఫలం దక్కిందన్నారు సిఈఓ వికాస్ రాజ్. అదేవిధంగా 34 లొకేషన్స్‌లలో 44 స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ కేంద్రాలు ఉన్నట్లు కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలు విడుదల చేస్తామని మరోసారి గుర్తు చేశారు.

## ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై అన్నదాతలు ఆగ్రహం



మొదటి పేజీ తరువాయి

తమ ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో ఆగ్రహించిన రైతులు, బుధవారం బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిని దిగ్బంధం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. గంట పాటు రాస్తారోకో నిర్వహించారు. దీంతో జాతీయ రహదారిపై ఎక్కడికక్కడ వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి.

**ఆందోళన చేస్తున్న రైతులు**

స్థానిక తహసీల్దార్ శ్రీధర్ ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. కాగా, అంతకుముందు భువనగిరి మండలం పచ్చల్లపాడు తండా గ్రామానికి చెందిన గిరిజన రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నాకు దిగారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి వడ్లు కొనకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు సీపీగెట్ నోటిఫికేషన్ విడుదల

మొదటి పేజీ తరువాయి

ప్రొఫెసర్ పాండురంగారెడ్డి తెలిపారు.

ఈనెల 20 నుంచి ప్రారంభంకానున్న రిజిస్ట్రేషన్లు

రాష్ట్ర ఉన్నత విద్యామండలి కాన్ఫరెన్స్ హాల్‌లో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి సహా పలు వర్సిటీల వైస్‌చాన్స్‌లర్లు ఈ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. ఈ ఏడాది సీపీగెట్ నిర్వహణ బాధ్యతలను ఉస్మానియా యూనివర్సిటీకే అప్పగించారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# హిందువుల సంఖ్య తగ్గుతోందా

భారత జనాభాలో హిందువుల శాతం క్రమంగా తగ్గుతోందా.. అంటే అవుననే అంటున్నారు. ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి(ఈఏసీ?పీఎం) తెలిపింది. భారత్‌లో హిందువుల జనాభా తగ్గుతూ ఉండగా, మరోవైపు బౌద్ధ, సిక్కు, ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీల జనాభా పెరుగుతూ పోయింది. ఇక పార్సీలు, జైనులు జనాభా కూడా తగ్గింది. సమీప మిత్ర దేశాల్లో మెజారిటీ మతస్తుల సంఖ్య పెరుగుతుండగా, భారత్‌లో మాత్రం ఆ జనాభా తగ్గినట్లు రిపోర్టులో తెలిపారు. 1950లో మన దేశంలో హిందువులు దేశ జనాభాలో 84.68 శాతం ఉండగా, 2015 నాటికి ఇది 78.06 శాతానికి క్షీణించిందని వెల్లడించింది. అంటే హిందువుల వాటా జనాభాలో 7.82 శాతం తగ్గిందని పేర్కొంది.ఇదే సమయంలో భారత దేశ జనాభాలో ముస్లింల శాతం పెరిగింది. 1950 భారత జనాభాలో 9.84 శాతం ఉన్న ముస్లిం జనాభా.. 2015 నాటికి 14.09 శాతం పెరిగినట్లు పేర్కొంది. ముస్లిం జనాభాలో పెరుగుదల పరిశీలిస్తే 43.15 శాతంగా నమోదైనట్లు వివరించింది. ఇక 1950?2015 మధ్య క్రైస్తవులు, సిక్కుల వాటా స్వల్పంగా పెరిగిందని తెలిపింది. జైనులు, పార్శీల శాతం తగ్గిందని వెల్లడిచింది. సమాజంలో భిన్నత్వాన్ని పెంపొందించేందుకు వీలుగా ఉన్న అనుకూల వాతావరణాన్ని ఈ మార్పులు సూచిస్తున్నాయని అభిప్రాయపడింది.ఇక జనాభా హెచ్చుతగ్గుల్లో మార్పులకు కొన్ని కారణాలను సలహా మండలి స్పష్టం చేసింది. విధానపరమైన చర్యలు, రాజకీయ నిర్ణయాలు, సామాజిక ప్రక్రియలు సమాజంలో జనాభా హెచ్చు తగ్గులకు కారణమవుతాయని తెలిపింది. శామికా రవి నేతృత్వంలోని ఈఏసీ?పీఎం ప్రపంచ వ్యాప్తంగా 167 దేశాల్లో పరిస్థితులను అధ్యయనం చేసి ఈమేరకు నివేదికను రూపొందించింది. ఆయా వర్గాల జనాభా నిర్దిష్టంగా ఎంద ఉందన్నది మాత్రం నివేదికలో పేర్కొనలేదు.తాజా నివేదిక ప్రకారం దక్షిణాసియాలోని బంగ్లాదేశ్, పాకిస్థాన్, శ్రీలంక, భూటాన్, ఆఫ్గానిస్థాన్ వంటి భారత పొరుగు దేశాల్లో మాత్రం ఆయా దేశాల్లోని మెజారిటీ మతస్థుల జనాభా శాతం పెరుగుతున్నట్లు నివేదిక తెలిపింది. మైనార్టీల వాటా గణనీయంగా తగ్గినట్లు పేర్కొంది. 1950?2015 మధ్య మాల్దీవులు మినహా అన్ని ముస్లిం మెజార్టీ దేశాల్లోనూ మెజార్టీ వర్గం ప్రజల వాటా పెరిగింది. మాల్దీవుల్లో మెజార్టీ వర్గంగా ఉన్న షఫీ సున్నీల వాట 1.47 శాతం తగ్గింది. బంగ్లాదేశ్‌లో మెజార్టీ మతస్తుల వాటా 18 శాతం పెరిగింది. భారత ఉపఖండంలో ఇదే అత్యధిక పెరుగుదల. మన దాయాది దేశం పాకిస్థాన్‌లో మెజార్టీ వర్గమైన హనాఫీ ముస్లింల వాటా 3.75 శాతం పెరిగినట్లు నివేదిక పేర్కొంది. మొత్తంగా ఆదేశ జనాభాలో ముస్లింల వాటా పరంగా పెరుగుదల 10 శాతం నమోదైంది. ముస్లిమేతరులు మెజారిటీ వర్గాలుగా ఉన్న దేశాల్లో మయన్మార్, భారత్, నేపాల్‌లో మాత్రం మెజారిటీ మతస్థుల వాటా తగ్గిందని పేర్కొంది. ఇక అధిక ఆదాయం ఉన్న 35 దశాల్లో మెజార్టీ మతస్థుల వాటా సగటున 29 శాతం క్షీణించింది. ప్రపంచ సగటు(22శాతం)తో పోలిస్తే ఇది ఎక్కువ.950 సంవత్సరంలో భారత్‌లో హిందువుల జనాభా 84.68 శాతం ఉండగా, 2015 నాటికి ఆ సంఖ్య 78.06 శాతానికి చేరుకున్నట్లు రిపోర్టులో వెల్లడించారు. మరో వైపు గడిచిన 65 ఏళ్ల కాలంలో ముస్లిం జనాభా మాత్రం 9.84 శాతం నుంచి 14.09 శాతానికి పెరిగిందని స్టడీలో పేర్కొన్నారు. మయన్మార్‌లో హిందువుల జనాభా పది శాతం పడిపోయింది. నేపాల్‌లో కూడా హిందువుల సంఖ్య 3.6 శాతం తగ్గినట్లు తెలిపారు.ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ కేంద్రంపై మరోసారి విరుచుకుపడ్డారు. ప్రధానమంత్రి ఆర్థికవ్యవహారాల సలహా మండలి(ఈఏసీ?పీఎం) నివేదికలోని గణాంకాలపై తేజస్వీ యాదవ్ సందేహం వ్యక్తంచేశారు. తాజాగా జనగణన చేపట్టకుండానే దేశంలో హిందూ, ముస్లింల జనాభాపై కేంద్రం ఎలా ఒక అంచనాకు వస్తుందని ప్రశ్నించారు. దేశంలో ముస్లింల జనాభా పెరిగిందని, హిందువుల జనాభా తగ్గిందంటూ విడుదలచేసిన ఈఏసీ?పీఎం రిపోర్ట్‌పై ఆయన స్పందించారు. “ అసలైన సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే హిందూ, ముస్లింల మధ్య మోడీ సర్కార్ చిచ్చుపెడుతోంది. జనాభా లెక్కలు లేకుండానే ఎలా ఈ కొత్త లెక్కలతో వచ్చారు.? 2021లో కూడా జనగణన ఎందుకు సాధ్యంకాలేదు. అప్పుడు, ఇప్పుడు మీరే అధికారంలో ఉన్నారు కదా. హిందూ, ముస్లింలను వేర్వేరుగా పక్షపాత ధోరణితో చూసే విధానాన్ని మానుకోండి. సమస్యల గురించే మాట్లాడండి’ అని తేజస్వీ హితవు పలికారు.

# భారీ వర్షానికి నిరాశ్రయులైన బాధితులను ఆదుకోవాలి

**– తక్షణ సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకోవాలి**
**– ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేసిన మొగ్గం సుమన్**



శాయంపేట, మే 15 (తీన్మార్ న్యూస్): శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో సోమవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి, భీకర గాలులకు గజ్జి సరోజన మరియు గజ్జి సరితల ఇల్ల పైకప్పు కొట్టుకుపోయి పూర్తిగా ధ్వంసం అయి నిరాశ్రయులుగా మిగిలారు. ఈ సందర్భంగా బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్ గజ్జి సరోజన మరియు గజ్జి సరితల ఇంటికి వెళ్లి వారి పరిస్థితులు తెలుసుకొని ప్రభుత్వం తక్షణమే ఈ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఈ కుటుంబాలు రెక్కాడితే కానీ డొక్క నిండని ఈ కుటుంబాలను రెవెన్యూ అధికారులు వెంటనే వీరి స్థితిగతులు తెలుసుకొని ప్రభుత్వపరంగా వీరికి తక్షణ సహాయం అందించాలని డిమాండ్ చేశారు. అప్పుసప్పుచేసి ఇళ్లను నిర్మించుకుంటే భారీ వర్షానికి తీవ్రమైన గాలులకు వారి ఇల్లు పూర్తిస్థాయిలో నిలువ నీడ లేకుండా అయ్యాయని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత అధికారులకు ప్రభుత్వానికి ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. నిత్యవసర వస్తువులు బట్టలు, పిల్లల పుస్తకాలు ఇంటిలో ప్రతి సామాగ్రి పూర్తిగా తడిసిపోయి ఇబ్బందులు పడుతున్నారు. ఈ కుటుంబాలను సందర్శించి స్థానిక మండల అధికారులు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి పెట్టి తక్షణమే ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందేలా చూడాలని అన్నారు. అదేవిధంగా ఈ మండలంలో భారీ వర్షానికి నష్టపోయిన అన్ని గ్రామాలలో ప్రజల సమస్యలు తెలుసుకుని వారిని ఆదుకోవాలని అధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పాదయాత్రకు సిద్ధమంటున్న మాధవీలత

హైదరాబాద్, మే 15: హైదరాబాద్ లోకసభ సెగ్మెంటులో బుర్ఖా ఎపిసోడ్ ఇప్పుడు కొత్త పంచాయితీగా మారింది. ఒక పోలింగ్‌బూత్‌లో బుర్ఖాలు తొలగించాలంటూ ముస్లిం మహిళలను బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలత కోరడం వివాదాస్పదమైంది. బూత్‌లెవల్ ఆఫీసర్ ఫిర్యాదుతో హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రాస్ స్పందించారు. ఆయన ఆదేశాలతో పోలీసులు ఈఎఫ్‌ఐ నమోదు చేశారు.బుర్ఖాలు తీయాలని ముస్లిం ఓటర్లను కోరడాన్ని మాధవీలత సమర్థించుకున్నారు. 150 మంది మహిళలను మరో ప్రాంతం నుంచి తీసుకొచ్చారన్న సమాచారంతో తాము ఆ పోలింగ్ బూత్‌కు వెళ్లామన్నారు. ఓటర్లను సరిపోల్చుకోవడానికి బుర్ఖాలు తొలగించాలని పోలీసులు కోరడం లేదన్నారు. మహిళా పోలీసులు అలా చెక్ చేయడానికి తమకు ఇన్‌స్ట్రక్షన్స్ లేవని తమ అధికారులు చెప్పినట్లు మాధవీలత ఆరోపిస్తున్నారు. హైదరాబాద్ పాతబస్తీలో దొంగ ఓట్ల భరతం పడతానని మాధవీలత అంటున్నారు. ఇందుకోసం తాను పాదయాత్ర చేస్తాననీ తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తొందరగా ధాన్యాన్ని తరలించాలి: చింతల రాజు

నెల్లికుదురు :రైతులు పండించి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి నటువంటి ధాన్యాన్ని తొందరగా కాంటాలు నిర్వహించి ధాన్యం కొనుగోలు కేంద్రం లేకుండా పూర్తి చేయాలని తాసిల్దార్ కోడి చింతల రాజు అన్నారు. బుధవారం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి నిర్వాహకులకు తగు సూచనలు ఇచ్చే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు పడి ధాన్యం తడిసే అవకాశాలు ఉన్నాయని దీంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటారని, ఉద్దేశంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో దానం లేకుండా నిర్వాహకులు కాంటాల్ నిర్వహించి కొనుగోలు చేసి తొందరగా కొనుగోలు కేంద్రాలను మూసివేయాలని తెలిపారు. రైతులను ఇబ్బందులు పెట్టవద్దని అన్నారు తొందరగా కాంటాలను నిర్వహించి లారీలలో మిల్లర్లకు పంపించే కార్యక్రమాన్ని మూడు రోజుల్లో పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ పుల్లయ్య వివో మంజుల కొనుగోలు కేంద్రం కమిటీ అధ్యక్షురాలు బొల్లం అనిత కార్యదర్శి గాండ్ల విజయ ఇన్చార్జి బండి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎంవి.రామన్ పాఠశాల జిల్లా టాపర్ లను అభినందించిన జిల్లా కలెక్టర్





**– పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి: జిల్లా కలెక్టర్**

ఆత్మకూర్, మే 15(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండలానికి చెందిన విద్యార్థులు 13 వ తేదీ విడుదల చేసిన సీబీఎస్ఈ 10వ తరగతి పరీక్షల ఫలితాలలో వనపర్తి జిల్లా మొదటి ర్యాంకు 484/500 97% మార్కులు సాధించిన ఎం.వి.రామన్ పాఠశాల ఆత్మకూర్ విద్యార్థి ఎన్.శ్లోకను జిల్లా కలెక్టర్ అభినందించారు. పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జి.వాత్సల్య (473), వి.దీపిక (471),ఈటె ధనుష్ చంద్ర (469),ఎ.నిహారి (467),వి.అభిజ్ఞ (464),కె.హరికృష్ణ (464),సయాద్ రిహాన్ (464),డి .ప్రణయ రెడ్డి (462),సాయి ప్రణీత్ రెడ్డి(462),టి.దీపిక రెడ్డి (461) మార్కులతో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేస్తూ వారిని ప్రోత్సాహిస్తూ మాట్లాడారు. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలని జిల్లా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ఎం.వి.రామన్ పాఠశాల విద్యార్థులు జిల్లా అత్యుత్తమ మార్కులు సాధించడం అభినందనీయమని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, సహకరించిన పాఠశాల యాజమాన్యానికి, ప్రిన్సిపాల్ కు,ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.

# పట్టణ ట్రాఫిక్ సీఐ గా ఓడి రమేష్



ఆర్మూర్ : పట్టణంలో ట్రాఫిక్ సిఐగా ఓడి రమేష్ బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ ఆదేశానుసారం ట్రాఫిక్ సిఐ రమేష్ అంబేద్కర్ చౌరస్తా, మామిడిపల్లి చౌరస్తా వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్మూర్ పట్టణంలో ఒకరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. వాహనాలను రోడ్డుపై పార్క్ చేయవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఆనంద్, పీసీ నర్సింగ్ రావు, నారాయణ, హెూం గార్డ్ మోహన్ లు పాల్గొన్నారు.

# అకాల వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలు వేగవంతం

**– జిల్లా అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్ ప్రకటన**

భువనగిరి జిల్లా ప్రతినిధి, మే 15(తీన్మార్ న్యూస్): అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని రైతుల శ్రేయస్సు కొరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేస్తామని జిల్లా అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో సూరేపల్లి, ఆర్.ఎస్.తండా, గూడూర్ గ్రామ రైతుల ఆందోళనను ఉద్దేశించి సంబంధిత అధికారులతో సమీక్ష చేశారు. ఆ కొనుగోలు కేంద్రాల పరిధిలో ధాన్యం తడిసిన విషయం వాస్తవం కాదని, స్థలాభావం, వరస సెలవుల వలన కొంత మేరకు ధాన్యం కొనుగోళ్లు మందగించాయని ఆయన అన్నారు. అదే విధంగా కేంద్రాల వద్ద రైతులు ఇబ్బంది పడుతున్నందున కొనుగోళ్లు వేగవంతం చేయాలని కేంద్ర నిర్వాహకులను కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో మిల్ పాయింట్ల వద్ద స్థలా భావం ఉన్నప్పటికీ, దానిని అధిగమించడానికి సమీప జిల్లాలు నల్గొండ, రంగారెడ్డి జిల్లాలకు ధాన్యం తరలింపు జరుగుతుందని, ఈరోజు నుంచి జనగామ, హనుమకొండ జిల్లాలకు కూడా 30000 మెట్రిక్ టన్నుల ధాన్యం ట్యాగింగ్ చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా లారీల కొరత ఏమి లేదని, ఎన్నికల దృష్ట్యా కేంద్రాలు, మిల్లుల వద్ద తగినంత మంది హమాలీలు లేక లారీల రాకలో జాప్యం జరిగిందని, బుదవారం నుండి రవాణా సజావుగా సాగిందని తెలిపారు. అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాల వద్ద తగినన్ని టార్పాలిన్లు ఏర్పాటు చేసుకోవలసిందిగా నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, రైతాంగానికి తమ తమ వరి కుప్పలను కప్పి పెట్టుకునే విధంగా సూచనలు అందజేశారు.

# అక్షరా కిరణం మానసిక వికలాంగుల ఆశ్రమానికి ఐదు క్వింటాలా బియ్యం వితరణ





రామన్నపేట, మే 15(తీన్మార్ న్యూస్): మండలంలోని కక్కిరేణి గ్రామంలో కన్స్ట్రక్షన్ ఇండస్ట్రీ డెవలప్ మెంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో బుధవారం అక్షరా కిరాణం నార్కట్ పల్లి ఆశ్రమానికి ఐదు క్వింటాళ్ల బియ్యాన్ని అనాధ ఆశ్రమానికి వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త వేముల సైదులు పాల్గొని వారు మాట్లాడుతూ ఆకలితో ఉన్నవాడికి అన్నం పెట్టడమే నిజమైన దైవసేవ అని వారన్నారు. సీఐడిసి కక్కిరేణి టైలరింగ్ సెంటర్ లో ఉన్న మహిళల సహకారంతో అనాధ ల ఆకలి తీర్చడం కోసం కృషి చేసిన వారి సేవలు అభినందనీయమని చిన్న ప్రయత్నమే పెద్ద మార్పుకు దారి తీసే విధంగా ప్రయత్నిస్తే సాధ్యం కానిది లేదని, మతిస్థిమితం లేని అనాధలను ఆదరించే విధంగా మానవత దృక్పథంతో ఇక ముందు కూడా మరిన్ని ఇతర సేవా కార్యక్రమాలు ఇలాగే నిర్వహించుటకు ముందుకు యువకులు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అక్షరాకిరణం కోఆర్డినేటర్ మేదరి కిరణ్ కుమార్, యాదాద్రి భువనగిరి సీఐడీసీ ఇన్స స్పెక్టర్ మెట్టు మధు, టైలరింగ్ డెమో కన్నెబోయిన నవ్య, అనంతల విజయలక్ష్మి, కనకమ్మ, భార్గవి, పుష్పమ్మ, నర్మద, కావ్య, సైదమ్మ, పారిజాత, భారతమ్మ, వరలక్ష్మి, రాధ, సంతోష, అనిత, సంధ్య, మమత, అనసూర్, తదితరులు పాల్గొన్నారు.

# పోచారం ప్రాజెక్టు కాలువలో బాతులు..



**– దొరికింది తినేద్దాం..**

నాగిరెడ్డిపేట్: ఆకలితో ఉన్న జీవికి ఆహారం దొరికితే ఆనందం వేరే ఉంటుంది. అదేవిధంగా వరంగల్ నుండి నాగిరెడ్డిపేట మండలం మీదుగా వలస వెళ్తున్న బాతులకు అదే కనిపించింది. ఉన్నట్టుండి బురద నీరు కనబడడంతో ఆ బురదలో తమకు కావాల్సిన ఆహారాన్ని వెతకడంలో బిజీ అయిపోయాయి బాతులు. వరంగల్ నుండి నాగిరెడ్డిపేట మీదుగా వెళుతున్న వలస బాతులకు పోచారం ప్రాజెక్టు ప్రధాన కాలువ అయినటువంటి గోలి లింగాల్ చీనూరు గ్రామాలను ఆనుకొని పారుతున్న పోచారం ప్రధాన కాలువ కనిపించడంతో ఉన్న బురద నీటిలో చిన్న చిన్న చేపలు, పురుగులు, దొరుకుతాయని బాతులు తిండి వేట కొనసాగించాయి. వందలాది బాతులు ఆ బురదలో వేటాడుతుంటే పాదాచారులు అదృశ్యాన్ని తిలకిస్తూ ఆనందం వ్యక్తం చేశారు.

# అందంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలి..

**- జూన్ 15 వ తేదీ లోగా గుడి చెరువు పనులు పూర్తి చేయాలి..**

**- గుడి చెరువు, పార్క్, అభివృద్ధి పనుల పరిశీలన: కలెక్టర్ అనురాగ్ జయంతి..**



వేములవాడ : వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి స్వామి గుడి చెరువు అభివృద్ధి పనులు అందంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని అధికారులను కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. గుడి చెరువు అభివృద్ధి పనుల్లో భాగంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ చెరువు ఆవరణలో టూరిజం శాఖ ఆధ్వర్యంలో బండ్ పార్క్ లో కొనసాగుతున్న నిర్మాణాలను కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పార్క్, ఇతర నిర్మాణ పనులను మ్యాప్ లు పరిశీలించి, క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఆధునిక టెక్నాలజీ వినియోగించి పనులు సంప్రదాయ బద్ధంగా, ఆధ్యాత్మికత ఉట్టి పడేలా ఉండాలని సూచించారు. పిల్లల ఆట స్థలాలు మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, ఆడుకునే పరికరాలు ఏర్పాటు చేయాలని, రంగులు వేయించాలని ఆదేశించారు. వాకింగ్ ఏరియా, ఓపెన్ జిమ్ తదితర పనులన్నీ జూన్ 15 వ తేదీ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్మికుల సంఖ్యను పెంచి, పనులు త్వరితగతిన చేపట్టాలని పేర్కొన్నారు. నటరాజ విగ్రహం ఏర్పాటు పనులు పూర్తి అయ్యాయని అధికారులు తెలిపారు. సూర్య నమస్కార్ వద్ద మొక్కలు, గ్రీనరీ ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయం సమీపంలో వేములవాడ మున్సిపల్ ఆద్వర్యంలో నిర్మిస్తున్న పార్క్ ను కలెక్టర్ పరిశీలించి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్ కు పలు సూచనలు చేశారు. ఆయన వెంట టూరిజం సీఈ వెంకటరమణ, డీఈ విద్యాసాగర్, జేఈ జీవన్ రెడ్డి, డీటీసీపీఓ అన్సారీ తదితరులు పాల్గొన్నారు.

# సచిన్ సెక్యూరిటీ గార్డ్ ఆత్మహత్య!

**తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డ ప్రకాశ్ కాప్డే**

**సచిన్ వీవీఐపీ సెక్యూరిటీలో విధులు నిర్వర్తిస్తున్న కాప్డే**



**భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ వ్యక్తిగత సెక్యూరిటీ సిబ్బంది** ఒకరు తుపాకీతో కాల్చుకుని బలవన్మరణానికి పాల్పడటం కలకలం సృష్టిస్తోంది. స్టేట్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ జవాన్ అయిన ప్రకాశ్ కాప్డే (39).సచిన్ వీవీఐపీ సెక్యూరిటీలో విధులు నిర్వర్తిస్తున్నాడు. ఆయన ఇటీవలే విధులకు సెలవు పెట్టి స్వగ్రామానికి వెళ్లాడు. ప్రస్తుతం ఇంటి దగ్గరే ఉంటున్నాడు. ఈ క్రమంలో బుధవారం ఉదయం తన వద్ద ఉన్న సర్వీస్ గన్‌తో మెడపై కాల్చుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఆయన్ని హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. కానీ ప్రకాశ్ అప్పటికే మృతి చెందాడు. ప్రకాశ్ ఆత్మహత్యపై పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.కాగా, వ్యక్తిగత కారణాలతోనే ఆయన ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలుసుకునేందుకు పోలీసులు ప్రకాశ్ తల్లిదండ్రులు, భార్యా పిల్లలు, సన్నిహితులు, స్నేహితులను ప్రశ్నిస్తున్నారు. వీవీఐపీ సెక్యూరిటీ సిబ్బంది ఆత్మహత్యకు పాల్పడటంతో ఎస్ఆర్‌పీఎఫ్ కూడా దర్యాప్తు చేస్తోంది.

# మరో రెండు రోజులు వర్షాలే



హైదరాబాద్ : రాగల రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. గురువారం రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులుతోపాటు గంటకు 40కి.మి వేగంతో వీచే ఈదురుగాలుతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్టు తెలిపింది. పశ్చిమ విదర్భ దాని పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన ఆవర్తనం బుధవారం విదర్భ పరిసర ప్రాంతాల్లో సగటు సముద్రమట్టానికి 0.9 కి.మి ఎత్తులో కేంద్రీకృతమై ఉన్నట్టు తెలిపింది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు చోట్ల వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్టు వివరించింది.కొమరంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్ ,హన్మకొండ, జనగాం, యాద్రాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చెల్ మల్కాజిగిరి ,వికారాబాద్, సంగారెడ్డి ,మెదక్ ,మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. బుధవారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం కురిసింది. సిర్పూర్‌లో అత్యధికంగా 37.3 మి.మి వర్షం కురిసింది. కొనసముందర్‌లో 34, జంబుగలో 29.3, పెద్ద కొప్పుగల్‌లో 27, జైనూర్‌లో 27, పోచారలో 26.8 మి.మి చొప్పున వర్షం కురిసింది. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు అత్యధికంగా జగిత్యాల జిల్లా జైనాలో 42.3డిగ్రీలు నమోదయ్యాయి.

# కమ్మర్ పల్లి గ్రామ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గం



కమ్మర్ పల్లి : కమ్మర్ పల్లి గ్రామ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలోని అన్ని కుల సంఘాల నుండి ఒక్కో సభ్యుడిని గ్రామ అభివృద్ధి కమిటీకి పంపించగా అందులో నుండి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ నూతన అధ్యక్షులుగా భోగ రామస్వామి, ఉపాధ్యక్షులుగా శివసాలం గణేష్, కోశాధికారిగా నూకల బుచ్చి మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా జైడి బాలకృష్ణ, సలహాదారులుగా కండక్టర్ రవీందర్, దూలూరి కిషన్ గౌడ్, తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నూతనంగా ఎన్నికైన గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులను ఇతర సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తమ వంతుగా పాటుపడతామన్నారు.గ్రామ సమస్యల పరిష్కారంలో ఎలాంటి వివక్షకు తావు లేకుండా అన్ని పార్టీలను కలుపుకొని ముందుకు పోతామన్నారు. ఈ కార్యక్రమంలో సున్నం మోహన్, బద్దం రాజేష్, కొత్తపల్లి గణేష్, అంకోజి అంకిత్, భూమేశ్వర్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అధికారుల గ్రామసభ



రామగిరి : రామగిరి మండలం బుధవారం పేట, రాజాపూర్ గ్రామాల్లో సింగరేణి ఓసీపీ-2 విస్తరణలో భాగంగా 708.16 గుంటల భూమిని సింగరేణి ఆధీనంలో ఉండగా మా సింగరేణి కి 88 ఎకరాల భూమి అవసరమని సింగరేణి యజమాన్యం రాజపూర్ లో గ్రామసభ నిర్వహించారు.రాజాపూర్ గ్రామ రైతులతో కలిసి రామగిరి ఎంపీపీ ఆ రెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ మాట్లాడుతూ, 88 ఎకరాల భూమి ఇవ్వాలంటే మొదట రాజాపూర్ గ్రామంలో ఇండ్లకు నెంబరు వేయాలని, అదేవిధంగా గత ఏడు సంవత్సరాల నుండి 708.16 ఎకరాల భూమికి రైతుబంధు, రైతు బీమా గ్రామాల్లో 30 కి పైగా చనిపోగా ఒక్కరికి 5 లక్షల చొప్పున రైతు బీమా ఇవ్వాలని, సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. అలాగే గ్రామస్తులు ఈసారి సింగరేణి అధికారులు గ్రామాలకు వస్తే ఇంటికి నెంబర్లు వేస్తేనే రావాలని లేకుంటే గ్రామాలలో అడుగుపెట్టావద్దని సింగరేణి అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో తాజా మాజీ సర్పంచ్ పాశం ఓదెలు పుల్లెల కొమురయ్య, లింగం రాజయ్య, పాశం కొమురయ్య, మాటేటి రవి, చోట మియా, కాసెట్టి తిరుపతి, పుల్లెల సతీష్, కలవేన శ్రీకాంత్, పుల్లల కిరణ్, నూనేటి లింగన్న, రౌతు సత్తయ్య, కాల్వ శ్రీనివాస్, కాల్వ ఆంజనేయులు, మొగిలి లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# డెడ్ స్టోరేజికి చేరిన పోచారం ప్రాజెక్టు..



నాగిరెడ్డిపేట్: నాగిరెడ్డిపేట్ ఎల్లారెడ్డి రెండు మండలాలకు వరప్రదాయని అయినటువంటి పోచారం ప్రాజెక్టులో ప్రస్తుత నీటిమట్టం పూర్తిగా అడుగంటిపోయి డెడ్ స్టోరేజ్ కి చేరింది. పోచారం ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 14.64 అడుగులు (1.820 )టీఎంసీలు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో కేవలం 0.121 టిఎంసి నీరు మాత్రమే ఉంది. ఈసారి ఖరీఫ్, రబీ 2 పంటల సాగు ప్రాజెక్టు ద్వారా నీటి పారుదల శాఖ అధికారులు నీటిని అందించారు. గత వర్షాకాలంలో పుష్కలంగా నీరు కురవడంతో ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండింది. వర్షాకాలంలో నాగిరెడ్డిపేట ఎల్లారెడ్డి మండలాలకు చెందిన అధికారిక లెక్కల ప్రకారం 10,500 ఎకరాలు సాగునీరు అందించగా, అనధికార లెక్కల ప్రకారం 17వేల ఎకరాలకు సాగునీరు అందించింది. అలాగే రబీ సీజన్లో ప్రాజెక్టు పరిధిలో బీజోన్ కు చెందిన ఎల్లారెడ్డి మండలంలోని సాగు భూములకు ప్రాజెక్టు ద్వారా నీరు అందించారు. ప్రస్తుతం పోచారం ప్రాజెక్టు డెడ్ స్టోరేజ్ కి చేరింది. నాగిరెడ్డిపేట మండలం వ్యాప్తంగా పోచారం ప్రాజెక్టు పైనే ఎక్కువ రైతులు ఆధారపడి జీవిస్తున్నారు. పోచారం ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండితే నాగిరెడ్డిపేట మండలంలో గల బోరుబావిలో పుష్కలంగా నీరు అందిస్తాయి. యాసంగి పంట ముగించుకొని వర్షాకాల పంటకు రైతులు సిద్ధమవుతున్నారు. వర్షాకాలం కంటే ముందే వర్షాలు కురవడం ప్రారంభం కావడంతో రైతులందరూ పొలాలను దున్నే పనిలో పడ్డారు. నాగిరెడ్డిపేట మండలంలో చిన్న కొద్దిపాటి వర్షానికి అక్కడక్కడ దున్నకాలు ప్రారంభించినట్లు సమాచారం. ఈసారి కూడా వర్షాలు సమృద్ధిగా కురిసి పోచారం ప్రాజెక్టు పూర్తి సయిలో నిండితే రెండు పంటలు పండే అవకాశం ఉంది.

# ఎన్నికల పత్రాల పరిశీలన

**- పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**



రామగిరి: లోక్ సభ ఎన్నికల పోలింగ్ సంబంధించిన పత్రాలను పక్కాగా పరిశీలించామని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగిరి మండలంలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ లలో యంత్రాల తరలింపు ప్రక్రియ అనంతరం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తాతో కలిసి పోటీలో ఉన్న అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లతో పోలింగ్ సంబంధించిన పత్రాలను పరిశీలించారు. పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ప్రశాంతంగా పోలింగ్ ముగిసిందని, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించు కున్నారని, ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ముగిసిన అనంతరం పటిష్ట బందోబస్తు నడుమ ఈవీఎం యంత్రాలను రిసెప్షన్ సెంటర్ లకు, అక్కడి నుండి స్ట్రాంగ్ రూములకు తరలించామని అన్నారు. అలగే పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, గతం కంటే అధిక పోలింగ్ జరిగిన పోలింగ్ కేంద్రాల పత్రాలను పరిశీలించారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో జరిగిన పోలింగ్ సరళి వివరాలను రిటర్నింగ్ అధికారి వివరించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ జివి శ్యామ్ ప్రసాద్, సహాయ ఎన్నికల అధికారి జె అరుణశ్రీ, దివాకర్, వి హనుమా నాయక్, బి గంగయ్య, చంద్రకళ, సంబంధిత అధికారులు, వివిధ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు కారు ప్రమాదం..వృద్ధ దంపతులు మృతి

**- ఇద్దరికి తవ్ర గాయాలు - మరొకరి పరిస్థితి విషమం**

**- కారులో మధిర నుంచి ఖమ్మం వెళ్తుండగా ప్రమాదం**

బోనకల్: చిన్న కుమారుడు దగ్గర నుంచి పెద్ద కుమారుడు వద్దకు వృద్ధ దంపతులను మనవడు తన సొంత కారులో తీసుకెళ్తున్నాడు. ఇంతలోనే బోనకల్ %-% ముష్టికుంట గ్రామాల మధ్య ప్రమాదవశాత్తు కారు రోడ్డు పక్కనే గల చెట్టును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వృద్ధ దంపతులు ప్రాణాలు కోల్పోయారు. వీరితోపాటు డ్రైవింగ్ చేస్తున్న మనవడు, వృద్ధ దంపతులకు సహాయకుడిగా పనిచేస్తున్న నాగరాజు తీవ్ర గాయాలు పాలయ్యారు. నాగరాజు పరిస్థితి విషమంగా ఉంది. కారు మంటల్లో పూర్తిగా కాలిపోయింది. ఈ సంఘటన మండలంలో తీవ్ర చర్చినయాంసముగా మారింది.

**ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం**

ఆంధ్రప్రదేశ్ లోనే ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం పెంగోళ్ళు గ్రామానికి చెందిన కొత్తూరు సూర్యనారాయణ డిగ్రీ కాలేజీ లెక్చరర్ గా పనిచేశాడు. కొన్ని సంవత్సరాల క్రితం ఉద్యోగ విరమణ చేశాడు. ఉద్యోగ విరమణ అనంతరం భార్య రుక్మిణి తో కలిసి మధిర పట్టణంలో స్థిరపడ్డాడు. సూర్యనారాయణ, రుక్మిణి దంపతులకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తనకు వస్తున్న పెన్షన్ తో జీవిస్తున్నాడు. సూర్యనారాయణకు ముగ్గురు కుమారులు ఉండటంతో ముగ్గురు కుమారులు ఒక్కొక్క నెల చొప్పున తల్లిదండ్రులను పోషిస్తున్నారు. దీంతోపాటు తల్లిదండ్రులకు పూర్తిస్థాయిలో సేవలు అందించేందుకు ఆన్లైన్లో కేర్ టేకర్ ను బుక్ చేసుకున్నారు. నాగరాజు అనే వ్యక్తి సూర్యనారాయణ రుక్మిణి దంపతులకు నిత్యం సహాయ కుడుగా ఉంటూ సేవలు అందిస్తున్నాడు. ఈ క్రమంలో మధిరలో చిన్న కుమారుడు గురు వెంకటేశ్వర్లు దగ్గర నెలరోజుల సమయం పూర్తి కావడంతో పెద్ద కుమారుడు విజయకుమార్ వంతు కావటంతో ఖమ్మంలో నివాసము ఉంటున్న విజయ కుమార్ తన తండ్రిని తీసుకొని రమ్మని కుమారుడు అనిల్ ని పంపించారు. అనిల్ తన తాతయ్య, నాయనమ్మలను తీసుకొని రావడానికి ఖమ్మం నుంచి తన సొంత కారు తీసుకుని మధిర వెళ్ళాడు. అనిల్ తన కారులో తాతయ్య, నాయనమ్మలు సూర్యనారాయణ, రుక్మిణి లతో పాటు వారికి సహాయకుడిగా ఉంటున్న నాగరాజును కారులో తీసుకొని బోనకల్ మీదుగా ఖమ్మం బయలుదేరారు. బోనకల్లు -ముష్టికుంట గ్రామాల మధ్య చిరునోముల గ్రామానికి చెందిన రిటైర్డ్ ఏఎస్పి అందాసు వెంకటేశ్వర్లు పొలము వద్ద కారు ఒక్కసారిగా ప్రమాదవశాత్తు చెట్టుకు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సూర్యనారాయణ, రుక్మిణి కారులోనే ప్రాణాలు కోల్పోయారు. అనిల్, నాగరాజు తీవ్ర గాయాలతో ప్రాణాలతో ఉన్నారు. అదే సమయంలో బోనకల్ మాజీ ఎంపీపీ తుళ్లూరు రమేష్ ఖమ్మం నుంచి బోనకల్లు వస్తున్నారు. కారులో చిక్కుకున్న వారిని బయటకు తీసే ప్రయత్నాలు చేశారు. ఈ సమయం లోనే మరికొందరు 108కు సమాచారం అందించారు. అప్పటికే 108 ఖమ్మం నుంచి బోనకల్లు వస్తూ ముష్టికుంట గ్రామం దాటింది. రెండు నిమిషాలలోనే 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకు న్నారు. అప్పటికే కారులో ఉన్న వారిని బయటకు తీసే ప్రయత్నాలు జరుగుతున్నాయి.వెంటనే 108 సిబ్బంది తమ వద్ద గల ఎక్కుమెంట్ గడ్డపార, ఫైర్ ఎగ్జాస్టర్ సహాయంతో కారు తలుపులను పగలగొట్టి సూర్యనారాయణ, రుక్మిణి మృతదేహాలతో పాటు అనిల్, నాగరాజులను బయటకు తీశారు. అప్పటికే కారు ముందు భాగం నుంచిమంటలు వ్యాపిస్తూనే ఉన్నాయి. ఆ మంటలలోనే వారిని 108 సిబ్బంది ప్రాణాలకు తెగించి బయటకు తీశారు. ప్రాణాలతో ఉన్న అనిల్, నాగరాజులను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నాగరాజు పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. బోనకల్ ఎస్సై కడగండ్ల మధుబాబు హుటా హుటేనా సంఘటన స్థలానికి చేరుకు న్నారు. ఆ తర్వాత మధిర సీఐ దొంగరి మధు కూడా సంఘటన స్థలానికి చేరుకు న్నారు. వృద్ధ దంపతుల వద్ద ఉన్న గుర్తింపు కార్డుల ఆధారంగా పోలీ సులు మృతదేహాలను గుర్తించి బంధువులకు సమా చారం అందిం చారు.బంధువులు సంఘటన స్థలానికి చేరుకొని మృత దేహాలను గుర్తించారు.రుక్మిణి ఒంటిపై సుమారు 15 లక్షల రూపా యలు విలువచేసే బంగారు నగలు కూడా ఉన్నాయి. కుటుంబ సభ్యులు వచ్చినతర్వాత ఆబంగారు నగలను పోలీసులు తీయించి వారికి అప్ప గించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాలనుమధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# డీఎంహెచ్ఓ అకస్మిక తనిఖీ..



బెజ్జంకి: మండల పరిధిలోని తోటపల్లి ఆరోగ్య కేంద్రాన్ని డీఎం హేచ్ఓ పుట్ల శ్రీనివాస్ బుధవారం అకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను తనిఖీ చేసి మందుల నిలువలు, రాష్ట్ర, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల రికార్డులను నమోదు చేసి, ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఆరోగ్య కేంద్రం వైద్యులు క్రిష్ణ తేజ్, పార్మాసిస్ట్ అనురాధ, సూపర్ వైజర్ కళావతి, ఎల్డీ కంప్యూటర్ మధు, సిబ్బంది పాల్గొన్నార. ఆరోగ్య కేంద్రాన్ని త్వరగా పూర్తి చేయాలి.. తోటపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులను డీఎంహేచ్ఓ పుట్ల శ్రీనివాస్ పరిశీలించారు. త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చేల గుత్తేదారుకు అదేశించాలని డీఎంహేచ్ఓ వైద్యులు క్రిష్ణ తేజ్ కు సూచించారు.

# సీఏఏ అమల్లోకి వచ్చాక తొలిసారి 14 మందికి భారత పౌరసత్వం

దిల్లీ: లోక్‌సభ ఎన్నికల వేళ కేంద్ర ప్రభుత్వం 'పౌరసత్వ సవరణ చట్టం–2019 ' అమలు ప్రక్రియను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్నవారికి తొలి విడతలో 14 మందికి భారత పౌరసత్వం మంజూరు చేసింది.
ఈ మేరకు కేంద్ర హోంశాఖ కార్యదర్శి అజయ్‌కుమార్ భల్లా దిల్లీలో వారికి సీఏఏ కింద జారీ అయిన పౌరసత్వ సర్టిఫికెట్లను అందజేశారు. దేశంలో సీఏఏ అమలుపై ఈ ఏడాది మార్చిలో కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. 2019 డిసెంబర్‌లో ప్రతిపక్షాల తీవ్ర నిరసనల మధ్య సీఏఏ చట్టం –2019 పార్లమెంటు ఉభయసభల్లో ఆమోదం పొందగా.. దీనికి రాష్ట్రపతి సమ్మతి కూడా లభించింది. సీఏఏ చట్టం ప్రకారం.. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి సత్వరమే భారత పౌరసత్వాన్ని ఇచ్చేలా కేంద్రం నిబంధనల్ని రూపొందించింది. 2014 డిసెంబరు 31 కంటే ముందు




ఈ మూడు దేశాల నుంచి మన దేశానికి వచ్చిన హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలకు ఇవి వర్తిస్తాయి. దరఖాస్తు ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లోనే ముగుస్తుంది.

# కాంగ్రెస్ లోకి 5గురు బీజేపీ ఎమ్మెల్యేలు

హైదరాబాద్, మే 15: కాంగ్రెస్ ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ సమిష్టి కృషితో తెలంగాణలో పోలింగ్ ప్రశాంతంగా జరిగిందన్నారు కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి. హైదరాబాద్ గాంధీ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నేత లక్ష్మణ్ పై మండిపడ్డారు. ఏ రాజకీయ పార్టీకి ఇబ్బంది లేకుండా తమ ప్రభుత్వం వ్యవహరించిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు ఎన్నికల్లో అధికారన్ని వాడుకొని ఇతర పార్టీలను ఇబ్బందికి గురిచేశాయన్నారు. లక్ష్మణ్ తమ పార్టీ నేతలని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఎవరు విజయం సాధిస్తారన్న దానిపై పండితుడు లాగా జాతకాలు చెప్తున్నారని ఎద్దేవా చేశారు. అయన కామెంట్స్ ప్రజలను కన్ఫ్యూజ్ చేసేలా ఉన్నాయన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్?కు ఈ ఎన్నికల్లో కూడా క్లియర్ మెజారిటీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీలను కూడా పార్టీ నెరవేరుస్తుందని చెప్పారు. తమ పాలనలో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారన్నారు. మీరు ఇచ్చిన హామీలు ఏమయ్యాయో చెప్పండి ముందు అని బీజేపీని విమర్శించారు. భారతదేశంలో యువతకు లక్షల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసింది బీజేపీ కాదా అని ప్రశ్నించారు. రూ.15 లక్షలు పేద వాడి అకౌంట్‌లో వేస్తా అన్నారు ఏమైందని నిలదీశారు. చెప్పింది చేయకుండా తప్పించుకునే దాంట్లో మీకు సాటి ఎవరూ రారన్నారు. ఏమైనా మాట్లాడితే దేవుడు పేరు చెబుతారని ఫైర్ అయ్యారు. మోసం అంటే తెలియని కుటుంబం గాంధీ కుటుంబం అని హామీలపై డిబేట్ కి వస్తారా అని సవాల్ విసిరారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం 5 సంవత్సరాలు ఎలాంటి డోకా లేకుండా నడుస్తుందన్నారు. కాంగ్రెస్?లో బీఆర్ఎస్ విలీనం అంటున్నారు.. కేసీఆర్?కి అంత అవసరం ఏమొచ్చిందని అడిగారు. లక్ష్మణ్ మాటలు అవగాహన లేకుండా మాట్లాడుతున్నట్లు ఉన్నాయని చురకలు అంటించారు. బీజేపీ నుండి కూడా కాంగ్రెస్ పార్టీలోకి 5 మంది వస్తారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాగే బీఆర్ఎస్ నుండి 20మంది ఎమ్మెల్యేలు తమ పార్టీలో చేరతారని చెప్పారు. దీంతో తమ బలం 90కి పెరుగుతుందని తమ ప్రభుత్వానికి ఎలాంటి డోకా ఉ ండదని స్పష్టం చేశారు.

# నీల గ్రామంలో చురుకుగా కొనసాగుతున్న ఉపాధి హామీ పనులు..

రెంజల్: రెంజల్ మండలం నీల గ్రామంలోని స్థానిక చెరువులో బుధవారం ఉపాధి హామీ పథకం పనులకు కూలీలు పెద్ద మొత్తంలో హాజరై పనులను ప్రారంభించారు. రాత్రి కురిసిన అకాల వర్షానికి చెరువులో మట్టి తొలగించడానికి సుమారు 350 మంది కూలీలు ఉ పాధి పనులను చేపట్టారని క్షేత్ర సహాయకుడు నారాయణ తెలిపారు. వాతావరణం చల్లబడడంతో కూలీల సంఖ్య పెరిగిందని ఆయన తెలిపారు. వ్యవసాయ పనులు పూర్తి అవ్వడంతో చాలామంది కూలీలు ఉపాధి పనులపై దృష్టి సారించారని అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు కొలతలను బట్టి కూలీలు పనులు చేసుకుంటున్నారని, రైతులు అట్టి మట్టిని తమ పంట పొలాల్లో కి తరలించడానికి ట్రాక్టర్ల ద్వారా ముందుకు రావడంతో కూలీలకు మరింత సులభతరంగా మారిందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు సరైన సౌకర్యాలు కల్పించనప్పటికీ వాతావరణం చల్లబడడంతో వారు ఇంటి నుంచే



వాటర్ బాటిల్ ని తెచ్చుకొని తమ పనులను చేసుకుంటున్నారని ఆయన అన్నారు.

# మావోయిస్టు ప్రాంతాల్లో పూర్తయిన ఎన్నికలు

## ఊపిరిపీల్చుకున్న అధికారులు

హైదరాబాద్, మే 15: మావోయిస్టుల ఇలాకాలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మావోయిస్టులు ఎన్నికల బహిష్కరణ హెచ్చరికలను లెక్కచేయకుండా ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మావోయిస్టు ప్రాబల్య ప్రాంతాల్లో ఓటింగ్ సరళి సజావుగా సాగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటల నుండి 4 గంటల వరకు సాగిన పోలింగ్ ప్రక్రియలో ఏజెన్సీ ప్రాంత వాసులు తమ ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకున్నారు. వరంగల్, జనగాం లో చిన్న చిన్న సంఘటనలు జరిగాయి. కానీ ఏజెన్సీ ప్రాంతంలో చిన్న వివాదానికి తావులేకుండా ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. మావోయిస్టుల హెచ్చరికలను లెక్కచేయకుండా పోలింగ్ లో పాల్గొన్నారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలోని భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గం మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడం ఎన్నికలు బహిష్కరించాలనే హెచ్చరికలతో రాష్ట్ర పోలీసుల తోపాటు కేంద్ర బలగాలతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు పోలీస్ అధికారులు. ఓటర్లు పెద్ద సంఖ్యలో ఓటుహక్కు వినియోగించుకోవడంలో 65 శాతం పోలింగ్ నమోదైంది. ఇక మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లో మహబూబాబాద్, డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గాలు తప్ప మిగితా ఐదు అసెంబ్లీకి నియోజకవర్గాలు భద్రాద్రి కొత్తగూడెం, పినపాక, ఇల్లంద, ములుగు, నర్సంపేట పూర్తిగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలు. దీంతో భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, ఖమ్మం జిల్లా ఎస్పీ ల పర్యవేక్షణలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. మావోయిస్టుల హెచ్చరికలతోపాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. దీంతో ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికలను ఎన్నికలను బహిష్కరించాలనే హెచ్చరికలను లెక్కచేయకుండా గిరిజనులు కిలోమీటర్ల మేర కాలీ నడకన వచ్చి ఓటు వేశారు. ములుగు నియోజకవర్గంలో 67.92 శాతం, పినపాక నియోజకవర్గంలో 65.91శాతం, ఇల్లందు నియోజకవర్గంలో 69.11 శాతం, భద్రాచలం నియోజకవర్గంలో 64.72 శాతం పోలింగ్ నమోదైంది. మావోయిస్టుల ప్రభావిత ప్రాంతాల్లో పోలింగ్ సజావుగా జరగడంతో పాటు అధిక శాతం పోలింగ్ నమోదు కావడంతో పోలీస్ ఊపిరి పీల్చుకున్నారు. భద్రాచలం, ములుగు సరిహద్దు ప్రాంతం చత్తీస్గడ్, మహారాష్ట్ర లో రెండు నెలలుగా వరుస ఎన్ కౌంటర్ లలో మావోయిస్టులు పదుల సంఖ్యలో మృతి చెందారు. మావోల నుండి ప్రతీకార చర్యల నేపత్యంతోపాటు మావోయిస్టులు ఎన్నికలు బహిష్కరించాలని హెచ్చరించడంతో ఈ క్షణంలో ఏం జరుగుతుందోనని పోలీసులు ఆందోళనకు గురయ్యారు. కానీ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు ఊపిరిపించుకున్నారు.

# పిచ్చి మొక్కలే ప్రమాద సూచికలు..!

- ఆదమరిస్తే అంతే సంగతులు
- నిద్రావస్థలో ఆర్ అండ్ బి అధికారులు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, స్థానికులు

రాయపర్తి: రోడ్డు మరమ్మతు పనులు చేపడుతూ రవాణా వ్యవస్థను మెరుగుపరిచే అధికారులు నిద్రావస్థ నుంచి తేరుకోకపోవడంతో రోడ్డుకు ప్రమాద స్థాయిలో ఏర్పడిన గుంత నుంచి వాహనదారులను కాపాడడానికి పిచ్చి మొక్కలే ప్రమాద సూచికలుగా నిలుస్తున్న ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రం నుండి అంబేద్కర్ కాలనీ, కొత్త రాయపర్తి, మహబూబ్ నగర్, రాగన్న గూడెం, పెర్కవేడు గ్రామాల గుండా నెక్కొండ, మహబూబాద్ కు వెళ్లే వాహనదారులు నిత్యం ఇదే రోడ్డును ఉపయోగిస్తారు. ప్రతిక్షణం వాహనాలతో రద్దీగా ఉండే రోడ్డుకు వైన్ షాప్ సమీపంలో గత కొంత కాలం క్రితం రోడ్డు బాక్స్ కల్వర్టు నిర్మించారు. కాల్వర్ట్ పై ప్రమాద స్థాయిలో గుంత ఏర్పడి నెలలు గడుస్తున్నా అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. స్థానికులు, స్థానిక అధికారులు



సంబంధిత అధికారులు ఆర్ అండ్ బి అధికారులకు తెలిపిన స్పందించకపోవడం శోచనీయం. రోడ్డు మధ్యలో గుంత ఏర్పడిన తీరు చూసి వాహనదారులు ప్రమాదానికి గురికాకుండా స్థానికులు గుంతపై పిచ్చి మొక్కలు పెట్టి ప్రమాదాలను నివారిస్తున్నారు. లక్షల్లో ప్రజాధనాన్ని జీతం రూపకంగా తీసుకుంటున్న అధికారులు విధులను నిర్వర్తించకపోవడం సిగ్గుచేటు అని ప్రజలు దుయ్యబడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మొద్దు నిద్రను వీడి రోడ్డు మరమత్తు పనులు చేపట్టి ప్రమాద స్థాయిలో ఏర్పడిన గుంతను పుడ్చాలని ప్రజానీకం కోరుతున్నారు.

# స్ట్రాంగ్ రూమ్స్ వద్ద మూడంచెల భద్రతా వ్యవస్థ

- స్ట్రాంగ్ రూమ్స్ వద్ద అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలి
- రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్

మంథని: ఎన్నికలు ప్రశాంతంగా పూర్తి చేయడం జరిగిందని, ఇక ఓట్ల లెక్కింపు మాత్రమే మిగిలి ఉంది అని, ఈవిఎం ల భద్రత కోసం స్ట్రాంగ్ రూమ్స్ వద్ద మూడు అంచెల పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ (ఐజీ) అన్నారు. మంగళవారం పెద్దపల్లి పార్లమెంట్ పరిధి పెద్దపల్లి జిల్లా మంథని, రామగుండం, పెద్దపల్లి నియోజకవర్గల ఈవిఎం ల భద్రత కోసం రామగిరి మండలం పన్నూర్ జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ మరియు మంచిర్యాల, బెల్లంపల్లి నియోజకవర్గంల ఈవిఎం ల భద్రత కోసం ఐజా ఇంజనీరింగ్ కళాశాల, ముల్కల, మంచిర్యాల స్ట్రాంగ్ రూమ్స్ ను సందర్శించి భద్రత ఏర్పాట్లు లను పోలీస్ అధికారులతో కలిసి సీపీ పరిశీలించి అధికారులకు సూచనలు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈవీఎంలను స్ట్రాంగ్‌రూమ్స్ దగ్గర పోలీసులు పటిష్ట బందోబస్తుతో భద్రపరిచామని తెలిపారు. ఇప్పటికే స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర 144 సెక్షన్‌తో పాటు మూడంచెల భద్రతా వ్యవస్థను అమలు చేస్తున్నాం అని స్థానిక పోలీసులు, ఆర్మ్ డ్ రిజర్వ్, కేంద్ర బలగాలు




స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పహారా కాస్తున్నారు. ఎలాంటి ప్రమాదానికి, అగ్నిప్రమాదానికి అవకాశం లేకుండా అగ్నిమాపక పరికరాలను సైతం అధికారులు అందుబాటులో ఉంచామన్నారు. స్ట్రాంగ్ రూం ల వద్ద 24 గంటలూ సాయుధ రక్షణలో ఉంటుంది, సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించబడుతుంది అన్నారు. ఈ స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర ఒక ఏసీపీ పర్యవేక్షణ లో ఒక సీఐలు, ఇద్దరు ఎస్ఐలతో పాటు ఇతర సిబ్బందితో 247 విధులు నిర్వహిస్తారన్నారు. సీపీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, టాస్క్ ఫోర్స్ మల్లారెడ్డి, రామగుండం సీఐ అజయ్ బాబు, మంచిర్యాల రూరల్ సీఐ అశోక్, మంచిర్యాల మహిళ పిఎస్ ఇన్స్పెక్టర్ వెంకట నర్సయ్య, ఎస్ఐ లు ఉన్నారు.

# గురుకుల పాఠశాలలో వృధా నీరు రాకుండా చర్యలు

- మిషన్ భగీరథ సాంకేతిక లోపాలను సరిదిద్దుకోవాలి
- అదనపు నీటిని వన్యప్రాణుల కోసం కేటాయించేందుకు ప్రణాళిక
- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
- కమ్మదనం గురుకుల పాఠశాలతో పాటు మిషన్ భగీరథ సమస్యలను పరిశీలించిన ఎమ్మెల్యే

షాద్ నగర్: మిషన్ భగీరథ వృధా నీటితో పాటు వర్షాలు పడ్డ సమయంలో వస్తున్న ప్రవాహంతో కమ్మదనం గురుకుల పాఠశాలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అలా జరగకుండా ప్రత్యామ్నాయ చర్యలు వెంటనే తీసుకుంటామని షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" స్పష్టం చేశారు. ఫరూక్ నగర్ మండలం కమ్మదనం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ విద్యాలత తదితర విద్యార్థులు తమ సమస్యలను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తెచ్చారు. దీంతో ఎమ్మెల్యే శంకర్ వెంటనే స్పందించారు. మంగళవారం స్థానిక కమ్మదనం గురుకుల పాఠశాలను అలాగే భగీరథ వాటర్ ప్లాంట్ ను సందర్శించారు. మిషన్ భగీరథకు సరఫరా అవుతున్న నీటి విషయంలో సాంకేతిక లోపాలతో నీరు వృధాగా పాఠశాలల్లోకి వస్తుందని ఆ సమయంలో సిబ్బంది ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టకపోవడంతో నీరంతా గురుకుల పాఠశాలలోకి ప్రవేశిస్తుందని పాఠశాల ప్రిన్సిపల్ విద్యాలత తెలిపారు. అయితే అదే సమయంలో వర్షాలు పడ్డప్పుడు కూడా నీరు పాఠశాలల్లోకి చేరుతుండడంతో పాఠశాల క్రీడా ప్రాంగణంతో పాటు విద్యార్థుల తరగతి గదులలోకి కూడా నీరు చేరుతుందని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ వృధా నీరు రాకుండా తమ గురుకుల పాఠశాలలో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే శంకర్ ను ప్రిన్సిపాల్ విద్యాలత వేడుకున్నారు.

**ప్రత్యామ్నాయ మార్గాలు చూద్దాం**

గురుకుల పాఠశాలలో వర్షం నీటితో పాటు మిషన్ భగీరథ నీటి సమస్య పాఠశాల విద్యార్థులకు అనేక సమస్యలు ఏర్పడుతున్న విషయమై ఎమ్మెల్యే శంకర్ మిషన్ భగీరథ ఈఈ నాగేశ్వరరావు, డిఈ సందీప్, ఏఈ రూప తదితర అధికారులతో సంఘటన స్థలంలో పిలిచి మాట్లాడారు. ఈ సమస్యను అధిగమించాలని గురుకుల పాఠశాలకు వస్తున్న వృధా నీరు రాకుండా ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాలని సూచించారు. అదేవిధంగా పాఠశాల



లోతట్టుగా ఉండటం వల్ల వర్షం నీరు వస్తుందని దీనిని మళ్లించేందుకు ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వన్యప్రాణులకు ఈ వృధా నీరు అవసరమయ్యేలా తాగడానికి ఈ నీరు జంతువులకు ఉ పయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ నీరు పాఠశాలకు రాకుండా ఇతర స్థలానికి మళ్ళించి అక్కడ ఒక నాలుగు ఎకరాల వరకు స్థలం చూసి ఆ నీటిని అందులో మళ్లించాలని అధికారులకు చెప్పారు. అయితే ఈ విషయమై సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడతానని ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకొని ఈ సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే శంకర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమ్మదనం గురుకుల హెచ్ఎం విద్యాలత, మిషన్ భగీరథ ఈఈ నాగేశ్వరరావు, డిఈ సందీప్, ఏఈ రూప, ఫరూక్ నగర్ మండల అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బాబర్ అలీ ఖాన్, కమ్మదనం ఎంపీటీసీ బొమ్మ అరుణ అంజయ్య గౌడ్, దేవగిరి నవీన్, లింగారెడ్డిగూడెం అశోక్, చందు, రాజు, రాఘవేందర్, శ్రీశైలం, యాదయ్య తదితరులు ఉన్నారు..

# 'కడుపులో పిండానికీ జీవించే హక్కు'

## – సుప్రీంకోర్టు

దిల్లీ: నెలలు నిండుతోన్న గర్భాన్ని తొలగించే అంశంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తల్లి కడుపులోని పిండానికీ జీవించే ప్రాథమిక హక్కు ఉందని స్పష్టం చేసింది.
27 వారాల గర్భాన్ని తొలగించాలంటూ 20 ఏళ్ల అవివాహిత చేసిన విజ్ఞప్తిని తోసిపుచ్చిన న్యాయస్థానం ఇలా స్పందించింది. 'గర్భం దాల్చి ఏడు నెలలు పూర్తి కావొస్తోంది. చిన్నారి మనుగడ మాటేమిటీ? ఆ సమస్యను ఎలా పరిష్కరిస్తారు? తల్లి కడుపులోని పిండానికీ జీవించే ప్రాథమిక హక్కు ఉంది. దాని గురించి ఏం చెబుతారు?' మెడికల్ బోర్డు ఇచ్చిన నివేదిక ప్రకారం.. పిండంతోపాటు తల్లి కూడా పూర్తి ఆరోగ్యంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈక్రమంలో ఆ గర్భాన్ని కొనసాగించేందుకు మహిళకు ఎటువంటి ప్రమాదం లేదు. గర్భవిచ్ఛిత్తికి నైతికంగా, చట్టపరంగా అనుమతి లేదు. చట్టానికి విరుద్ధంగా ఎటువంటి ఆదేశాలు జారీ చేయలేం' అని సుప్రీం ధర్మాసనం స్పష్టంచేసింది. పిండం గుండె చప్పుడు ఆపాలని ఏ కోర్టు చెబుతుంది! అంతకుముందు మహిళ తరఫున న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్టు కేవలం తల్లి గురించే చెబుతోందన్నారు. బిడ్డ కడుపులో ఉన్నందున.. డెలివరీ అయ్యేవరకు అది తల్లి హక్కు అవుతుందన్నారు. తన క్లయింటు నీట్ పరీక్షకు సిద్ధమవుతున్నారని.. తీవ్ర మానసిక వేదనతో బయటకు కూడా రాలేకపోతున్నారని



అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో సమాజాన్ని ఎదుర్కోలేరన్నారు. ఈనేపథ్యంలో ఆమె మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఉన్నత న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. తన గర్భాన్ని తొలగించేందుకు అనుమతించాలని కోరుతూ దిల్లీకి చెందిన ఓ మహిళ అక్కడి హైకోర్టును ఆశ్రయించారు. విచారించిన న్యాయస్థానం.. పూర్తి నివేదికను తెప్పించుకుంది. 27 వారాల గర్భం కావడంతో... దాన్ని తొలగించేందుకు నిరాకరిస్తూ మే 3న తీర్పు వెలువరించింది. దీనిని బాధిత మహిళ సుప్రీంకోర్టులో సవాలు చేయగా.. జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టీ, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం విచారించింది.

# ఆందోళనలతో పీవోకే....

శ్రీనగర్: పాక్ ఆక్రమిత కశ్మీర్(పీవోకే) ఆందోళనలతో అట్టుడుకుతోంది. అవామీ యాక్షన్ కమిటీ చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. ఈ క్రమంలో ఓ పోలీసు ఆందోళనకారులకు చిక్కాడు. దీంతో అతడిని కొట్టి చంపేశారు. ఈ ఘర్షణల్లో ఇప్పటి వరకు 90 మంది తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ యాక్షన్ కమిటీకి చెందిన నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హింసాత్మక ఘటనలతో ఆ ప్రాంతంలో వ్యాపారాలు నిలిచిపోయాయి. ఆందోళనకారులను అదుపు చేయడానికి భద్రతా దళాలు ఒక దశలో కాల్పులు జరిపాయి. స్థానిక మంగ్లా డ్యామ్ నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్ను తమకు ఉచితంగా ఇవ్వాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. గోధుమలపై రాయితీ ఇవ్వాలని కోరుతున్నారు. ఈ ప్రాంతంలో ద్రవ్యోల్బణం తీవ్రస్థాయికి చేరింది. ధరలు భారీగా పెరిగాయి. దీంతో స్థానిక ప్రభుత్వంపై ప్రజలు తిరుగుబాటు చేశారు. వీటిని అడ్డుకునేందుకు ప్రభుత్వం 144 సెక్షన్ విధించింది. ఉద్యమకారులపై పోలీసులు కాల్పులు జరుపుతున్నారని పీవోకేలో ఉద్యమకారుడు అంజాద్ అయూబ్ మిర్జా తెలిపాడు. కాల్పుల్లో ఇద్దరు చనిపోయాయని వెల్లడించాడు. పొరుగు దేశం(భారత్) జోక్యం చేసుకోవాలని కోరాడు. ఇక్కడ పరిస్థితులు దిగజారిపోయని పేర్కొన్నాడు. ఈ ప్రాంతానికి స్వాతంత్ర్యం కల్పించాలని ప్రాధేయపడ్డాడు. జీలం నదిపై మంగ్లా ఆనకట్టను 1967లో నిర్మించారు. మిర్పూర్ జిల్లాలోని అత్యంత సారవంవతమైన భూములను తీసుకుని ఈ ఆనకట్ట నిర్మించారు. ఇక్కడ భారీ హై డ్రోపవర్ ప్లాంటు ఉంది. 1975 నాటికే డ్యామ్ నిర్మాణ ఖర్చులు వచ్చేశాయి. 2010లో ఇక్కడ 250 బిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేశారు. దీని ఆదాయం మొత్తం పాకిస్థాన్ ప్రభుత్వం తీసుకుంటోంది. పాక్ ఆక్రమిత కశ్మీర్లోని స్థానిక ప్రభుత్వానికి రూపాయి కూడా ఇవ్వడం లేదు. డ్యామ్లో మొత్తం 1400 మెగా వాట్ల విద్యుత్ తయారవుతుంది. వీటిలో 300 మెగావాట్లను స్థానికంగా ఇస్తామని నాడు పాక్ ప్రభుత్వం పీవోకే ప్రభుత్వానికి మాట ఇచ్చింది. కానీ మాట తప్పి ఇక్కడి విద్యుత్ను పంజాబ్ రాష్ట్రానికి తరలిస్తోంది. మరోవైపు పంజాబ్ ప్రజలకన్నా స్థానికులు విద్యుత్కు అధిక ధర చెల్లిస్తున్నారు. ఇదే అసంతృప్తికి కారణమైంది. మరోవైపు పాకిస్థాన్ పీవోకేలోని చెట్లను కూడా అక్రమంగా నరికివేస్తోందని పరిశోధకుడు డాక్టర్ షబ్బీర్చౌద్రీ తెలిపారు. దీంతో మట్టిపెళ్లలు విరిగిపడుతున్నాయని, వరదలు వస్తున్నాయని వెల్లడించారు. ఈ ప్రాంతంలో ఏటా 300 కోట్ల పాకిస్థానీ రూపాయ లకు సరిపడా పువ్వులు, వన మూలికలు పండిస్తారు. వీటిని పాక్ కార్పొరేషన్లు విక్రయించుకుని సొమ్ము చేసుకుంటున్నాయి. స్థానిక ప్రభుత్వానికి ఇచ్చే నిధులపై ఎలాంటి రికార్డులు లేవు. ఇక నీలం లోయలో అమూల్యమైన రత్నాలు దొరుకుతాయి. పాకిస్థాన్ దాదాపు 40 బిలియన్ డాలర్లకుపైగా విక్రయించింది. అయినా కనీస సదుపాయాలు కల్పిం చడం లేదు. పాక్ ప్రభుత్వం ఆగడాలు పెరగడంతోతిరుగుబాటు మొదలైంది.

# ఎన్నికల సిబ్బంది పై లాఠీచార్జి అన్యాయం

**– ఉద్యోగ ఉపద్యాయుల ఆత్మగౌరవం కు భంగం కలిగించే చర్య**

**– రెమ్యూనరేషన్ చెల్లింపు లో తేడా లేకుండా చూడాలి**

**– ఎన్నికల డ్యూటీ సర్టిఫికెట్ అందరికి అందేలా చూడాలి**

జగిత్యాల: భారతదేశ పద్దెనిమిదవ పార్లమెంట్ ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు నిబంధనల ప్రకారం రెమ్యూనరేషన్ చెల్లించాలని అడిగినందుకు ఉపాధ్యాయులపై సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ లో లాఠీచార్జి చేయడం దారుణమని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారి గంగధారి మహేష్, సర్వ సతీశ్ ,గొల్లపల్లి మహేష్ గౌడ్ లు సంయుక్తంగా మంగళవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు.. పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులపై లాఠీచార్జి చెయ్యడం అనేది ఓడ ఎక్కేదాక ఓడ మల్లన్న ఓడ దిగాక బోడి మల్లన్న అనే సామెత ను నిజం చేసినట్లు గా ఉందని ఎన్నో వ్యయప్రయసాలను ఇబ్బందులను ఎదుర్కొని 1951 సంవత్సరం నుండి నేటి వరకు ప్రతి ఎన్నికల ను విజయవంతం చేయుట లో ఉద్యోగ, ఉపాధ్యాయుల కృషిని అభినందించాల్సిన చోట లాఠీలతో దెబ్బలు కొట్టించడం దారుణం అని చర్యగా ఆయన అభివర్ణించారు. వెంటనే రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జరిగిన సంఘటన పై విచారణ చేసి బాద్యులైన వారి పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల విధులు నిర్వహించిన వారికి ఒకే విధమైన రెమ్యూనరేషన్ చెల్లింపు లో జరిగిన పొరపాట్ల ను సరిచేయలని,సిబ్బంది అందరికి డ్యూటీ సర్టిఫికెట్ అందేలా చూడాలని,అలాగే భవిష్యత్ లో ఎన్నికల నిర్వహణ ఎలా ఉంటే బాగుంటుందని ప్రస్తుతం జరిగిన ఎన్నికల సమయంలో జరిగిన పొరపాట్ల పై అన్ని స్థాయిలోని సిబ్బంది తో సమిక్ష చెయ్యాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మ్యాన పవన్ కుమార్,బోగ శ్రీనివాస్, జనార్దన్, విరబత్తిని శ్రీనివాస్, బండారి సతీశ్,వంశీ, రవి,సుధాకర్, శంకర్, సాయిరెడ్డి,అభయ్ రాజ్, శ్రీనివాస్,విజయ్,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

# ఫలితాల టెన్షన్.. ఉపశమనం కోసం నేతల ట్రిప్పులు

హైదరాబాద్: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో లోక్సభ ఎన్నికలు ముగిశాయి. అటు ఆంధ్రప్రదేశ్లో అసెంబ్లీ ఎన్నికలు కూడా ఎట్టకేలకు పూర్తయ్యాయి. పోటాపోటీగా సాగిన ఎన్నికల సమరం ముగిసినట్లైంది. ఇక ఓట్ల లెక్కింపు కోసం నేతలు 20 రోజులపాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొన్నది. లోక్సభ ఎన్నికలు మొత్తం ఏడు దశల్లో జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు నాలుగు దశలు పూర్తయ్యాయి. మిగతా మూడు దశలు కూడా పూర్తైన తర్వాత దేశవ్యాప్తం గా జూన్ 4 (మంగళవారం) ఓట్ల లెక్కింపును చేపట్టనున్నారు. తెలంగాణ లో లెక్కింపు కేంద్రాలలో ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 14 టేబుల్స్ చొప్పున ఏర్పాటు చేయనున్నారు. 500 పోలింగ్ కేంద్రాల కంటే ఎక్కువ ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాల్లో టేబుల్స్ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఈవీఎంలతో పాటు 500 పోస్టల్ బ్యాలట్ ఓట్లకు ఒక టేబుల్ను అదనంగా ఏర్పాటు చేయనున్నారు. వివిధ ప్రాంతాల్లో పోలైన పోస్టల్ బ్యాలట్లను ఆయా నియోజకవర్గాల్లోని రిటర్నింగ్ అధికారుల ఆధ్వర్యంలో భద్రపరిచారు. రాష్ట్రవ్యాప్తంగా 44 కేంద్రాల్లో ఓట్లను లెక్కించనున్నారు. ఇప్పటికే స్ట్రాంగ్రూంల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. కేంద్ర బలగాలతోపాటు సీసీ కెమెరాల నిఘాలో పర్యవేక్షిస్తున్నారు. ప్రజలు ఎవరిని తమ ప్రతినిధిగా ఎన్నుకు న్నారో తెలియాలంటే మరో మూడు వారాలు ఆగాల్సిందే. లోక్సభ ఎన్నికల్లో ప్రజా తీర్పు ఏ విధంగా ఉండబోతుందనే టెన్షన్ నుంచి ఉపశమనం కోసం నేతలు జాలీగా ట్రిప్పు ప్లాన్ చేస్తున్నారు. ఎగ్జిట్ పోల్స్ తెలియాలన్నా జూన్ 1వ తేదీ వరకు ఆగాల్సిన పరిస్థితి నొలకొంది. ప్రచార హడావుడి, మైకుల హోరు, రోడ్షోలు, ర్యాలీలు, సభలు, సమావేశాలతో హోరెత్తించిన ఫలితాలు వచ్చేలోపు కాస్త సేదతీరేందుకు సిద్ధమవుతున్నారు. దీనిలో భాగంగా కొందరు విదేశాలకు వెళ్లేందుకు పయణమవుతుంటే.. మరికొందరేమో స్వదేశంలోనే పర్యాటక ప్రాంతాలకు కనీసం రెండు, మూడు వారాల పాటు గడపాలని ప్రణాళికలు వేసుకుంటున్నారు. ఒకటి రెండు వారాలపాటు తమను కలవడానికి కూడా ఎవరూ రావొద్దని ఆదేశిస్తున్నారు. మే 17 నుంచి ఐరోపా పర్యటనకు వెళ్లేందుకు ఏపీ ముఖ్యమంత్రి జగన్ సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే.

# మారని హైద్రాబాదీ ఓటర్

హైదరాబాద్: ఎప్పటిలాగే గ్రామాల్లో కంటే రాజధాని నగరంలోనే పోలింగ్ శాతం తక్కువగా నమోదైంది. కంపెనీలు సెలవులు ప్రకటించినా.. అవగాహన కార్యక్రమాలు చేపట్టినా.. అభ్యర్థులు విస్తృతంగా ప్రచారం చేసినా హైదరాబాదీ ఓటర్ల తీరు మారలేదు. సెలవు రోజును ఇంటిలో గడపడానికే కేటాయించుకున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్గిరి, చేవెళ్ల లోక్ సభ నియోజకవర్గాల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదైంది. మరీ ముఖ్యంగా హైదరాబాద్ లోక్ సభ స్థానంలో రాష్ట్రంలోనే అత్యల్పంగా ఓటింగ్ శాతం నమోదైంది. హైదరాబాద్లో 1984 నుంచి ఎంఐఎం కుటుంబం లేదా ఎంఐఎం మద్దతున్న అభ్యర్థులు మాత్రమే గెలుస్తూ వస్తున్నారు. రెండు సార్లు చార్మినార్ ఎమ్మెల్యేగా గెలిచిన ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ.. ఆ తర్వాత 2004 నుంచి వరుసగా నాలుగు సార్లు హైదరాబాద్ ఎంపీగా గెలిచారు. ఈ సిట్టింగ్ ఎంపీ మరోసారి హైదరాబాద్ నుంచి బరిలో దిగగా.. బీజేపీ నుంచి కొంపెల్లి మాధవీలత ఆయనపై పోటీ చేస్తున్నారు. ఈ సారి వీరి మధ్య పోటీ రసవత్తరంగా సాగుతుందని, ప్రచారమూ జోరుగా సాగడంతో పోలింగ్ శాతం పెరుగుతుందని చాలా మంది ఆశించారు. కానీ, ఈ సారి కూడా ఉదయం నుంచే హైదరాబాద్ నియోజకవర్గంలో పోలింగ్ నత్తనడకన సాగింది. సాయంత్రం మూడు గంటలకు ఇక్కడ 29.47 శాతం పోలింగ్ నమోదైంది. మూడు గంటలకల్లా గ్రేటర్ స్థానాలు మినహాయిస్తే మరే చోటా 55 శాతానికి తక్కువగా పోలింగ్ నమోదు కాలేదు. పాతబస్తీలోని కొన్ని చోట్ల గడప గడపకు తిరుగుతూ ఓటు వేయాలని అభ్యర్థనలు చేశారు. తలుపు తట్టి మరీ ఓటు వేయాలని విజ్ఞప్తులు చేశారు. గత పార్లమెంటు ఎన్నికల్లోనూ హైదరాబాద్ లోక్ సభ స్థానంలో పోలింగ్ శాతం తక్కువే నమోదైంది. చాలా సార్లు రాష్ట్రంలోని అత్యల్పంగా ఇక్కడే ఓటింగ్ నమోదవుతున్నది. గత 2019 లోక్ సభ ఎన్నికల్లో రాష్ట్రంలో మొత్తంగా 62.77 శాతం పోలింగ్ శాతం నమోదైతే.. హైదరాబాద్లోనే అత్యల్పంగా 44.84 శాతం రిపోర్ట్ అయింది. అప్పుడు గరిష్టంగా ఖమ్మంలో 75.3 శాతం నమోదైంది. అంతకుముందు 2014 లోక్ సభ ఎన్నికల్లో ఉమ్మడి ఏపీలో మొత్తంగా 74.34 శాతం పోలింగ్ నమోదవ్వగా.. హైదరాబాద్లో 53.30 శాతం నమోదైంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చేవెళ్లలో 60.51 శాతం, మల్కాజ్గిరిలో 51.05 శాతం, సికింద్రాబాద్ 53.06 శాతం పోలింగ్ నమోదైంది. 2014లోనూ అత్యల్ప ఓటింగ్ గ్రేటర్ పరిధిలోని మల్కాజ్గిరిలో నమోదైంది. అప్పుడు ఓవరాల్గా ఏపీలో 74.34 శాతం పోలింగ్ నమోదైంది

# ఎవరూ ఊహించని మెజారిటీతో ఆర్ఆర్ఆర్ గెలువబోతున్నారు

**– కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రతిఒక్కరికీ రుణపడి ఉంటాం**

**– జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి**

ఖమ్మం : భారతదేశ దశదిశను మార్చేందుకు ఓటు అనే ఆయుధాన్ని వినియోగించుకున్న ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు... ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేసిన రామసహాయం రఘురాం రెడ్డిని గెలిపించేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఏడు నియోజకవర్గాల్లో ఓటు వేసిన ప్రజానీకానికి రుణపడి ఉంటామ న్నారు. ఇందుకోసం రాత్రింబవళ్లు నిద్రహారాలు మాని కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుల,అభిమానుల, కార్యకర్తల సేవలు మరువలేనివన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు మండుటెండను సైతం లెక్కచేయకుండా పోలింగ్లో పాల్గొన్నారంటే బీఆర్ఎస్, బీజేపీ పార్టీలపై ప్రజలకు ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుందన్నారు. గెలుపు కళ్లముందే కనబడుతుందని ఉమ్మడి ఖమ్మంజిల్లా చరిత్రలోనే ఎవరూ ఊహించనంత మెజారిటీతో ఆర్ఆర్ఆర్ గెలువబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. అలాగే పాలేరు నియోజకవర్గ బాధ్యుడిగా వ్యవహరించిన తనకు పాలేరులో పార్టీ నాయకులు,అభిమానులు, కార్యకర్తలు ఆదరించిన తీరు ఎప్ప టికీ గుర్తుండిపోతుందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్క రూ కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయడం జరిగిందన్నారు. వారికి భవిష్యత్తులో మంచి గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు.


# జీవన్ రెడ్డి చెల్లించాల్సిందే...!



నిజామాబాద్: నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ బస్ స్టాండ్ సమీపంలోని 7059 చదరపు గజాల భూమిని విష్ణుజిత్ ఇన్ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీకి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) అద్దెకు ఇస్తూ ఒక ఒప్పందం చేసుకుంది. ప్రత్యామ్నాయ రెవెన్యూ పెంచుకునేందుకు గాను 33 సంవత్సరాలకు బిల్ట్ ఆపరేట్ ట్రాన్స్ఫర్(బీవోటీ) కింద జూన్ 1, 2013న ఆ భూమిని ఆర్టీసీ లీజ్కు ఇచ్చింది. ఆ స్థలంలో ఒక షాపింగ్ మాల్ను సదరు కంపెనీ డెవలప్ చేసింది. కాగా 2017లో విష్ణుజిత్ ఇన్ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సతీమణి రజితా రెడ్డి స్వాధీనం చేసుకొని ఆ షాపింగ్ మాల్ కు జీవన్ రెడ్డి మాల్ అండ్ మల్టీపెక్స్ గా పేరుపెట్టారు. థర్డ్ పార్టీలకు అందులోని స్టాళ్లను జీవన్ రెడ్డి లీజ్కు ఇచ్చారు. ఒప్పందం ప్రకారం ఆ కంపెనీ సకాలంలో ఆర్టీసీ సంస్థకు అద్దె చెల్లించలేదు. 2015 అక్టోబర్ వరకు రూ.4.30 కోట్ల బకాయిను సంస్థకు పడింది. దీంతో అప్పుడే టెర్మినేషన్ ఆర్డర్ను సంస్థ జారీ చేసింది. దీంతో రెండు పర్యాయాలు రూ.69 లక్షలను చెల్లించిన జీవన్ రెడ్డి.......... మిగతా బకాయిలను చెల్లించాలని పలుసార్లు నోటీసులు పంపించినా స్పందించలేదని ఆర్టీసీ స్పష్టం చేసింది. గత ఏడాది అక్టోబర్ వరకు రూ.8.65 కోట్ల బకాయిలు ఉన్నాయని, అప్పుడు మళ్లీ నోటీసులు జారీ చేయడంతో... గతేడాది అక్టోబర్ నెలలో రూ.1.5 కోట్లను మాత్రమే చెల్లించారని ఆర్టీసీ వివరించింది. ఆ తర్వాత షోకాజ్ నోటీసులు పంపించడంతో గత ఏడాది డిసెంబర్ లో విడతల వారీగా మొత్తం రూ.2.40 కోట్లను జీవన్ రెడ్డి చెల్లించారు. షోకాజ్ నోటీసును సవాల్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే హైకోర్టును ఆశ్రయించగా..... టీఎస్ఆర్టీసీకి బకాయిలు చెల్లించాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరిలో విడతల వారీగా రెండు కోట్లను చెల్లించారు. అయితే ఈ కేసుపై బకాయిలన్నీ నెల రోజుల్లో చెల్లించాలని, అది ప్రజల డబ్బుని ఈ సంవత్సరం మార్చి 27న హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. బకాయిలు చెల్లించకుంటే నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని సంస్థ ఆదేశించింది. నెల రోజుల గడువు పూర్తైన మొత్తం బకాయిను ఆ కంపెనీ చెల్లించలేదని ఆర్టీసీ సంస్థ పేర్కొంది. ఇప్పటివరకు రూ.2.51 కోట్ల అద్దె బకాయిలు పెండింగ్లో ఉన్నాయని ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో హైకోర్టు ఉత్తర్వుల 302 మేరకు ఈ నెల 9వ తేదీన నోటీసులు ఇవ్వడానికి ఆర్టీసీ అధికారులు షాపింగ్ మాల్ కు వెళ్లారు. ఆ మాల్ లో థర్డ్ పార్టీ స్టాళ్లు ఉండటంతో వారికి సమాచారం ఇచ్చేందుకు మైక్ లో అనౌన్స్ చేశారు. నిజామాబాద్ లో ప్రెస్ మీట్ నిర్వహించి టీఎస్ఆర్టీసీ, సంస్థ ఉన్నతాధికారు లపై మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అసత్య ఆరోపణలు చేశారని, ఇష్టానుసారంగా నిరా ధారమైన ఆరోపణలు చేయడాన్ని టీఎస్ఆర్టీసీ యాజమాన్యం తీవ్రంగా ఖండిస్తోందని సంస్థ తేల్చి చెప్పింది. ఆయన చేసిన వ్యాఖ్యలను ఆయన విజ్ఞతకే సంస్థ వదిలేస్తోందని తెలిపింది. అద్దె బకాయిల విషయంలో లీజ్ ఒప్పందం, హైకోర్టు ఆదేశాల ప్రకారమే సంస్థ నడుచుకుంటోందని, టీఎస్ఆర్టీసీ యాజమాన్యం మరొక్కసారి స్పష్టం చేసింది. బకాయిలు చెల్లించాలని గత 5 సంవత్సరా లుగా 20కి పైగా నోటీసులను సంస్థ జారీ చేసినా... తమకు ఎలాంటి నోటీసులు జారీ చేయలేదని ఆరోపించడం లో ఏమాత్రం నిజం లేదని ఆర్టీసీ అధికారులు అన్నారు. అలాగే జీఎస్టీ కేంద్రానికి చెల్లించడం లేదనడం పూర్తిగా అర్ధరహితం అని సంస్థ భావించింది. నిబంధనల ప్రకారమే క్రమం తప్పకుండా జీఎస్టీని కేంద్రానికి సంస్థ చెల్లిస్తోందని,బకాయిల విషయంలో సంస్థ ఏమాత్రం రాజీపడటం లేదు. నిబంధనల మేరకే వాటిని వసూలు చేయడం జరుగుతోంది. ఒప్పందం ప్రకారం డబ్బులు చెల్లించకుండా ఉద్దేశపూర్వకంగా సంస్థపై, ఉన్నతాధికారులపై వ్యక్తిగతంగా ఆరోపణలు చేయడం సరికాదని సంస్థ పేర్కొంది.

# తెలుగు రాష్ట్రాల్లో కూల్ వెదర్

హైదరాబాద్, మే 15: నిన్న తూర్పు మధ్యప్రదేశ్ నుంచి విదర్భ, మరాత్వాడ, అంతర్గత కర్ణాటక, తమిళనాడు మీదుగా కోమరిన్ ప్రాంతం వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో కొనసాగిన ద్రోణి / గాలి విచ్ఛిన్నతి ఈ రోజు బలహీనపడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో క్రింది స్థాయి గాలులు ప్రధానముగా దక్షిణ, ఆగ్నేయ దిశల నుండి వీస్తున్నాయి. ఈ రోజు, రేపు, ఎల్లుండి తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో తేలికపాటి నుండి మోస్తారు కొన్ని చోట్ల కురిసే అవకాశం వుంది. ఈరోజు రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 – 50 కి. మీ., వేగంతో వీచే ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుండి మోస్తారు, భారీ వర్షాలు, వడగళ్ళతో కూడిన వర్షాలు అక్కడ అక్కడ కురిసే అవకాశం వుంది. రేపు కొన్ని జిల్లాలలో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 – 50 కి. మీ., వేగంతో వీచే ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడ అక్కడ కురిసే అవకాశం వుంది. ఎల్లుండి రాష్ట్రంలో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 – 40 కి. మీ., వేగంతో వీచే ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడ అక్కడ కురిసే అవకాశం వుంది. మే 10న ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు (గాలి వేగం గంటకు 40 నుంచి 50 కి.మీ.) కూడిన వర్షాలు తెలంగాణలో ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మహబూ బాబాద్, వరంగల్, హన్మకొండ, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. హైదరాబాద్ లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. సాయంత్రం లేదా రాత్రి సమయం లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 35 డిగ్రీలు, 24 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల ఈదురు గాలులు దక్షిణ –తూర్పు దిశలో వీచే



అవకాశం ఉంది. గాలి వేగం గంటకు 4 – 6 కిలో మీటర్ల నుంచి వీచే అవకాశం ఉంది. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 37.8 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 23.5 డిగ్రీలుగా నమోదైంది. 62 శాతంగా గాలిలో తేమ శాతం నమోదైంది. దక్షిణ అంతర్గత కర్ణాటక, పొరుగు ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం ఇప్పుడు సగటు సముద్రమట్టానికి 1.5 కిలో మీటర్ల వరకూ విస్తరించి ఉంది. ద్రోణి దక్షిణ అంతర్గత కర్ణాటక నుంచి వాయువ్య మధ్యప్రదేశ్ వరకూ మధ్య మహారాష్ట్ర మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కిలో మీటర్ల ఎత్తులో విస్తరించింది. నైరుతి రుతుపవనాలు మే 19 నాటికి దక్షిణ అండమాన్ సముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలు, నికోబార్ దీవులలోకి ప్రవేశించే అవకాశం ఉంది. ఉత్తర కోస్తాలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడినజల్లులు అనేక చోట్ల కురిసే అవకాశం ఉందని వాతావరణ అధికారులు తెలిపారు. భారీ వర్షం ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. దక్షిణ కోస్తాలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశం ఉందని వాతావరణ అధికారులు తెలిపారు.

# కాంగ్రెస్ సర్కార్ లెక్క ఇది

న్యూఢిల్లీ: లోక్సభ ఎన్నికల పర్వంలో నాలుగో విడత పోలింగ్ కూడా పూర్తయింది.. ఇప్పటికే మూడు విడతల్లో జరిగినా పోలింగ్ 70 శాతం దాటలేదు. ఈ క్రమంలో 4వ విడతలో 70 శాతం దాటించేందుకు ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో అన్ని పార్టీలు ఇప్పటికే ఒక అంచనాకు వస్తున్నాయి. ప్రధానంగా ఎన్డీఏ కూటమి తమదే అధికారం అని అంచనా వేస్తోంది. ఇక కాంగ్రెస్ పార్టీ కూడా గెలుపుపై ధీమాతో ఉంది. ఏ రాష్ట్రం నుంచి ఎన్ని సీట్లు వస్తాయని లెక్కలు వేస్తోంది. ఇప్పటికే జరిగిన మూడు విడతల పోలింగ్తో తమకు 200 సీట్లు ఖాయమయ్యాయని బీజేపీ చెబుతోంది. ఇక కాంగ్రెస్ కూడా వందకుపైగా వస్తాయని అంచనా వేస్తోంది. కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి పదేళ్లు అధికారంలో ఉన్నందున సహజం గానే ఆ ప్రభుత్వంపై వ్యతిరేకత తమకు కలిసి వస్తుందని కాంగ్రెస్ భావిస్తోంది. ఇక అదే సమయంలో ఎన్డీఏ కూటమిలో అధిపత్యం కూటమిలోని కొన్ని పార్టీలకు రుచించడం లేదని భావిస్తోంది. ఎన్నికల తర్వాత ఇలాంటి పార్టీలు కూటమి నుంచి బయటకు వస్తాయని అంచనా వేస్తోంది. అదే జరిగితే తమకు మరింత మద్దతు లభిస్తుందని హస్తం నేతలు లెక్కలు వేసుకుంటున్నారు. లోక్సభ ఎన్నికల ఫలితాల తర్వాత ప్రస్తుతం ఎన్డీఏ కూటమిలో ఉన్న జేడీఎస్, టీడీపీ, జేడీయూతో పాటు మరికొన్ని పార్టీలు బయటకు వస్తాయని కాంగ్రెస్ అంచనా వేస్తోంది. బీజేపీ అధిపత్యాన్ని నితీశ్కుమార్, చంద్రబాబు నాయుడు, కుమారస్వామితోపాటు తటస్థంగా ఉన్న పార్టీలు కూడా సహించవని లెక్కలు వేసుకుంటున్నారు. ఈ పార్టీలు కూటమి నుంచి బయటకు వచ్చి యూపీఏకు మద్దతు ఇస్తాయని అంచనా వేస్తున్నారు. ఇక బీజేపీతో ఉంటూ.. మరికొన్ని పార్టీలు కూడా ఎన్నికల ఫలితాల తర్వాత ఎన్డీఏకు వెన్నుపోటు పొడుస్తారని కాంగ్రెస్ పార్టీ అంచనాలో ఉంది.

# అభివృద్ధిని మరిచి అరాచకాలను ప్రోత్సహిస్తోండ్లు

## –మంత్రికి చిత్తశుద్ధ ఉంటే చిన్న కాళేశ్వరానికి నిధులు వచ్చేవి

## –జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్



మంథని: పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన మంత్రి ఈ ప్రాంత అభివృద్ధిని మరిచి అరాచకాలను ప్రోత్సహిస్తోండ్లని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు.

మంగళవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పుట్ట మధు0 మాట్లాడుతూ పదేళ్ల కాలంలో ఐదేళ్లు పదవి పోయి, మరో ఐదేళ్ల అధికారంలో లేకుండా ఉండి అధికారంలోకి వచ్చిన మంథని ఎమ్మెల్యే ఈ ప్రాంత అభివృద్ధిపై దృష్టి సారించకుండా ప్రజాసంక్షేమాన్ని విస్మరించారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మొసలి కన్నీళ్లు కార్చి అధికారంలోకి వచ్చారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం అయ్యారని ఆయన విమర్శించారు. అభివృద్ధి సంక్షేమంపై దృష్టి పెట్టకుండా ప్రజలను భయాందోళనలకు గురిచేసే విధంగా ఇప్పటి వరకు 35ఎంఎం ట్రయల్ మాత్రమే చూశారు ఇక ముందు 70ఎంఎం సినిమా చూపిస్తానని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన ఐదు మాసాల్లో చిన్న కాళేశ్వరం పూర్తి చేసేందుకు నిధులు కేటాయించడం, తాడిచర్ల భూపాలపల్లి రోడ్డు నిర్మాణం కోసం నిధులు తీసుకురావాలనే ఆలోచన చేయలేదన్నారు. ఐదు మాసాల్లో ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఆలోచన చేసిఉంటే ఓడేడ్ బ్రిడ్జి కూలిపోయేది కాదని ఆయన అన్నారు.

కేవలం మూడు నాలుగు కోట్ల నిధులు తీసుకు రావడంలో మంథని ఎమ్మెల్యే విఫలం అయ్యాడని ఆయన విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధిపై అధికారులతో సమీక్షలు చేయకుండా బీఆర్ఎస్ పార్టీ నాయకులపై రౌడీ షీట్లు ఎలా ఓపెన్ చేయాలని, ఇక్కడ ఉన్న సంపదను ఎలా తరలించాలనే ఆలోచన చేశారని ఆయన వివరించారు. ఐదు మాసాల కాలంలో ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేశారని, ప్రజలకు ఇచ్చిన హమీలపై దృష్టిపెట్టకుండా కాలం వృదా చేశారన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఇక్కడ మంథని ఎమ్మెల్యే ఒక్కటేనని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఈనాడు ఎన్నికల సమయంలో రాజ్యాంగం మారుస్తారని బీజేపీపై విషప్రచారం చేస్తున్న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పేలా రాజ్యాంగంపై అవగాహన కల్పించే బాధ్యత తామే తీసుకుంటున్నామని అన్నారు. రాజ్యాంగం గురించి తెలియక పోవడం మూలంగానే 50ఏండ్లుగా మూడు ఓట్లు ఉన్న ఒక్క కుటుంబం, మూడు వందలు ఉన్న ఒక్క కులం, కాంగ్రెస్ పార్టీ ఇంత పెద్ద సమాజాన్ని ఏలుతోందన్నారు. తాము పట్టుమని పదిమంది ఉన్నా పిడికిలి బిగించి పోరాటంచేస్తామన్నారు. భయానికో ప్రలోభాలకో పదవుల కోసం పార్టీ మారినోళ్లు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని, పార్టీ మారినోళ్ల ఇంట్లో పింఛన్ రావాలన్నా, రైతుబంధు రావాలన్నా, ఇతర పథకాలు రావాలన్నా ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమనే విషయాన్ని గుర్తించాలన్నారు. పార్టీ మారినా వారు తల ఎత్తుకునేలా చేసేది బీఆర్ఎస్ పార్టీ అని గుర్తించాలన్నారు. గ్యారెంటీ పథకాలు, హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌పార్టీ ప్రజల్లో విశ్వసం కోల్పోయిందని, ప్రజలు కాంగ్రెస్‌పార్టీపై నమ్మకం లేక బీఆర్ఎస్ పార్టీని ఆదరించారని అన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు ప్రజలు మద్దతుగా నిలిచారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నా అధికార పార్టీకి భయపడకుండా పార్టీని కాపాడుకునేందుకు ప్రయత్నం చేసి నిలబడ్డ ప్రతి కార్యకర్తతో పాటు ప్రజాసంక్షేమం, అభివృద్ధిని చూసి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఆదరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయనధన్యవాదాలు తెలిపారు. ఈ పాత్రికేయుల సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు తగరం శంకర్ లాల్, జక్కు రాకేష్, కౌన్సిలర్ గర్రెపల్లి సత్యనారాయణ లు పాల్గొన్నారు.

# మీ అభిమానాన్ని గుండెల్లో దాచుకుంటా

## – ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి



ఖమ్మం జిల్లా, మే 15 : పార్లమెంటు స్థానంలో ఓటరు చైతన్యం స్పష్టమైంది. తెలంగాణలోని 17 స్థానాల్లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో 75.19 శాతం ఓట్లతో ఖమ్మం పార్లమెంటు నియోజక వర్గం రాష్ట్రంలోనే మేటిగా నిలవడం గొప్ప పరిణామం. ఈ ఓట్ల సునామీ సృష్టించిన సరికొత్త చరిత్రలో నేను సైతం భాగస్వామిని అయినందుకు గర్వపడుతున్నాను. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లోలాగే ఈ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ను ప్రభంజన శక్తిగా నిలిపేందుకు కంకణం కట్టుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మట్టా రాగమయి , వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్ , అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ , కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు లకు, కాంగ్రెస్ గెలుపులో భాగం పంచుకునేందుకు కదం తొక్కుతూ గళం కలిపిన సీపీఎం, సీపీఐ, సీపీఐ(ఎం ఎల్) మాస్ లైన్ పార్టీల ప్రతినిధులు, కార్యకర్తలకు, కాంగ్రెస్ తో కలిసి నడిచిన తెలుగు దేశం పార్టీ తమ్ముళ్లకు, ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో శ్రమించిన కాంగ్రెస్ పార్టీ స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాహిత కార్యక్రమాలను ప్రజా క్షేత్రంలోకి తీసుకెళుతూ నాకు మరింత ప్రాచుర్యం కల్పించిన ప్రింట్ ఒ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల సహకారాన్ని మరువలేను. పార్టీపై ప్రేమతో, నాపై అభిమానంతో బహిర్గతం అవ్వకుండా నాకు వెన్నుదన్నుగా నిలిచిన అజ్ఞాత కార్యకర్తలకు సైతం రుణ పడి ఉంటా. వేసవి ఎండను సైతం లెక్క చేయకుండా ఓటు కోసం పోటెత్తిన ఓటరు మహాశయులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మీరు నాపై కురిపించిన ప్రేమ, అభిమానాన్ని ఎప్పటికీ నా గుండెల్లో దాచుకుంటాను. ఈ ఎన్నికల సాక్షిగా మీతో పెనవేసుకున్న ఆ బంధాన్ని, అనుబంధాన్ని జీవిత కాలం కొనసాగిస్తానని మాట ఇస్తున్నాను.

# డిగ్రీ కోర్సులకు పెరుగుతున్న డిమాండ్

హైదరాబాద్: తెలంగాణలోని డిగ్రీ కళాశాలల్లో ఈ విద్యాసంవత్సరం నుంచి కొత్తగా బీఎస్సీ ఆనర్స్ కోర్సు అందుబాటులోకి రానుంది. 2024–25విద్యాసంవత్సరం నుంచే 11 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలతో పాటు మరికొన్ని ప్రైవేట్ డిగ్రీ కాలేజీల్లో ఆనర్స్ కోర్సును ప్రవేశపెట్టాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. ఈ కోర్సులో ప్రవేశాలు పొందిన విద్యార్థులు మూడేళ్ల తర్వాత కూడా ఆపేయవచ్చు.మూడేళ్ల తర్వాత నిలిపివేసిన విద్యార్థులకు బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ డిగ్రీ ఇస్తారు. నాలుగేళ్లు పూర్తి చేసిన వారికి మాత్రం బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ ఆనర్స్ డిగ్రీ ఇస్తారు. రెండేళ్ల క్రితం తొలిసారిగా పొలిటికల్ సైన్స్, ఆర్థికశాస్త్రంలో బీఏ ఆనర్స్ కోర్సును ప్రవేశపెట్టారు. నిజాం కళాశాల, కోఠి మహిళా కళాశాల, బేగంపేట మహిళా, సిటీ కళాశాలల్లో ఈ కోర్సు అందుబాటులో ఉంది. తాజాగా బీఎస్సీ కంప్యూటర్ సైన్స్‌కు కూడా ఆనర్స్‌ను విస్తరించారు. విద్యార్థులను డిగ్రీ కోర్సుల వైపు మళ్లించేందుకు దేశవ్యాప్తంగా కసరత్తు జరుగుతోంది. ఇందులోభాగంగా కొత్త కొత్త ప్రయోగాలు చేస్తున్నారు. మార్కెట్ అవసరాలకు అనువైన కోర్సులను తెస్తున్నారు. ఈ ఏడాది ఇంటర్మీడియెట్ 2.95 లక్షల మంది పాసయ్యారు. రాష్ట్రంలో 1.10 లక్షల ఇంజనీరింగ్ సీట్లుండగా, వీటిలో ఏటా 90 వేల మంది వరకు చేరుతున్నారు.మిగతా వాళ్లంతా డిగ్రీ వైపే మొగ్గు చూపుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకునే నాలుగేళ్ల డిగ్రీ కోర్సులు, ఇంజనీరింగ్‌తో సమానమైన కంప్యూటర్ సైన్స్, డేటాసైన్స్ కోర్సులను ఉన్నత విద్యామండలి తెస్తోంది. ఈ ఏడాది నుంచి 11 డిగ్రీ కాలేజీల్లో కంప్యూటర్ సైన్స్‌ను ఆనర్స్ కోర్సుగా అందిస్తున్నారు. అయితే ఈ ప్రయత్నాలు ఏమేరకు ఫలితాలిస్తాయన్నది వేచి చూడాలని, ఇది అనేక అంశాలపై ఆధారపడి ఉందని అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో మొత్తం 1,073 డిగ్రీ కాలేజీలుండగా, 4,68,880 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఏటా వీటిలో సగం కూడా భర్తీ అవ్వడం లేదు. దీంతో గత ఏడాది 3,86,544కు సీట్లను కుదించారు. అయినా భర్తీ అయినవి 2,12,818 మాత్రమే. ఈ నేపథ్యంలో అధికారులు ఈసారి మరో 82,336 సీట్లకు కోత పెట్టారు. కొత్త కోర్సులు పెట్టుకుంటే తప్ప సీట్లకు అనుమతించలేమని ఉన్నత విద్యామండలి స్పష్టం చేసింది. కంప్యూటర్ సైన్స్, బీకాం కంప్యూటర్స్, డేటా సైన్స్ వంటి కోర్సులు కేవలం ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లోనే ఎక్కువగా పెడుతున్నారు. హైదరాబాద్ వంటి నగర ప్రాంతాల్లో ఉండే కాలేజీలు కొత్త కోర్సులను పెడుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో కాలేజీలు మాత్రం దీన్ని సాహసంగానే భావిస్తున్నాయి. కంప్యూటర్ కోర్సులు తెచ్చినా, అత్యధిక వేతనాలిచ్చి ఫ్యాకల్టీ సమకూర్చడం, మౌలిక వసతులు ఏర్పాటు చేయడం కష్టమనే ధోరణితో ఉన్నాయి. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో కాలేజీల్లోని సీట్లు మిగిలిపోతున్నాయి. విద్యార్థులు కూడా ఇంటర్ తర్వాత రాజధాని బాట పడుతున్నారు. డిగ్రీతోపాటు ఉపాధి లభించే కొన్ని సాఫ్ట్‌వేర్ కోర్సులు నేర్చుకోవచ్చనే యోచనతో ఉన్నారు. – సెంటర్ ఫర్ ఎకనమిక్ అండ్ సోషల్ స్టడీస్ (సెస్) అధ్యయనం ప్రకారం రాష్ట్రంలో పేద, మధ్య తరగతి విద్యార్థులు చాలా వరకూ డిగ్రీ తర్వాత ఏదో ఒక ఉపాధిని ఎంచుకుంటున్నారు. కరోనా తర్వాత ఈ పరిస్థితి స్పష్టంగా కన్పిస్తోంది.

– ఇంజనీరింగ్‌లో సాఫ్ట్‌వేర్ రంగంలో సులభంగా స్థిరపడొచ్చని విద్యార్థులు భావిస్తున్నారు. దీంతో సీఎస్ఈ, ఇతర కంప్యూటర్ సైన్స్ కోర్సుల వైపు వెళ్తున్నారు. గత ఐదేళ్లలో 90 శాతం విద్యార్థుల కౌన్సెలింగ్ ఆప్షన్లు ఈవిధంగానే ఉన్నాయి. – డిగ్రీలో కామర్స్ వైపు ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. అకౌంటింగ్‌తోపాటు, కంప్యూటర్ కోర్సులూ దీనికి అనుసంధానమై ఉన్నాయి. దీంతో ప్రైవేటు సెక్టార్‌లో డిగ్రీ తర్వాత స్థిరపడే వీలుందని భావిస్తున్నారు. గత ఏడాది దోస్త్‌లో కూడా 37 శాతం మంది విద్యార్థులు కామర్స్‌ను ఎంచుకున్నారు. – లైఫ్ సైన్స్‌కూ ఓ మోస్తరు డిమాండ్ పెరుగుతోంది. కుుర్పొరేట్ సెక్టార్‌లో ఉపాధికి అవకాశాలున్నాయుని విద్యార్థులు అంచనా వేస్తున్నారు. దీంతో 19 శుతం మంది లైఫ్ సైన్స్‌ను ఎంచుకుంటున్నారు. తర్వాత స్థానాల్లో ఆర్ట్స్, ఫిజికల్ సైన్స్ కోర్సులున్నాయి.

# కాంగ్రెస్ లో బీఆర్ఎస్ విలీనం

హైదరాబాద్, మే 15: త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందని రాజ్యసభ సభ్యులు కే. లక్ష్మణ్ అన్నారు. కారు పని అయిపోయిందని విమర్శించారు. జాకీ పెట్టిన లేపినా కారు లేచే ప్రసక్తే లేదని చెప్పారు. భవిష్యత్ అంత బీజేపీ దేనని ప్రజలంతా బీజేపీవైపే చూస్తున్నారని తెలిపారు. హైదరాబాద్ లో లక్ష్మణ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పార్టీల కంటే ఎక్కువ సీట్లు బీజేపీకే వస్తాయని తెలిపారు.నాలుగు విడతల్లోనే బీజేపీ మెజారిటీ సాధించిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ప్రతి పక్ష హోదా కూడా దక్కుతుందో లేదో చూడాలని కే. లక్ష్మణ్ అన్నారు. రేవంత్ రెడ్డిని ప్రజలు నమ్మండం లేదని రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మారుస్తున్నారని ఆరోపించారు. కేవలం ఓట్ల కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని లక్ష్మణ్ తెలిపారు.

# 12 నుంచి 14 స్థానాలు కాంగ్రెస్ కే

మంథని: పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలో 12 నుంచి 14 స్థానాలు కాంగ్రెస్ గెలుచుకోబోతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఆయన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ , రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సింగ్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. మీడియా సమావేశానికి ముందు మంత్రి శ్రీధర్ బాబు స్వ గ్రామమైన మంథని మండలం ధన్వాడలో వివిధ దేవాలయాల మూడో వార్షికోత్సవం సందర్భంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొని వేద పండితుల ఆశీర్వచనం స్వీకరించారు. మిత్రుడు శ్రీధర్ బాబు ఆహ్వానం మేరకు పూజా కార్యక్రమాల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాం ధన్వాడలో పర్యటనతో ఈరోజు ధన్యమైందని డిప్యూటీ సీఎం తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం సాధారణ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు ఎండ వేడిని లెక్కచేయకుండా తీవ్రంగా శ్రమించారు వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని, దేశ సంపదను, రాజ్యాంగాన్ని కాపాడేందుకు ఎన్నికల్లో దేశ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వారికి కాంగ్రెస్ పార్టీ పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ప్రపంచంలో అతిపెద్ద లౌకికదేశంగా భారతదేశ అన్ని నిలబెట్టేందుకు యువ నేత రాహుల్ గాంధీ తీవ్రంగా శ్రమించారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర, మణిపూర్ నుంచి మహారాష్ట్ర వరకు బస్సు యాత్ర చేసిన విషయాన్ని ఆయన వివరిం చారు. ఎన్నికల ఫలితాల తదుపరి రాహుల్ గాంధీ సుదీర్ఘ పోరాట ఫలితాలు కనిపిస్తాయి అన్నారు. ఇండియా కూటమి అధికారం లోకి వస్తుంది దేశ సంపద ప్రజలకు పంచుతుంది, ఆర్థిక, సామాజిక, భావజాలాన్ని కోల్పోయిన బిజెపి వారి మీద వారికి నమ్మకం లేక ఇతర అంశాలను జొప్పిస్తున్నారు. అయినప్పటికీ ప్రజలు నిలబడి ఇండియా కూటమిని గెలిపించబోతు న్నారని తెలిపారు.

# ఆశల పల్లకీలో ముగ్గురు నేతలు

హైదరాబాద్: ఈ సారి సార్వత్రిక ఎన్నికలకు ఎన్నడూ లేనంతగా ప్రాధాన్యత లభించింది. మూడు ప్రధాన పార్టీల నేతలు హోరాహోరీగా తెలంగాణలో ప్రచారం సాగించారు. రెండు జాతీయ పార్టీలు బీజేపీ, కాంగ్రెస్ అగ్ర నేతలంతా దాదాపు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 16 రోజుల పాటు బస్సు యాత్ర నిర్వహించారు. కాగా ఎలాంటి బహిరంగ సభలు నిర్వహించలేదు. పార్లమెంట్ లో అధిక సీట్లు రాబట్టుకోవడం ద్వారా తమ సత్తా చాటాలని మూడు పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి ఈ ఎన్నికలను. కాగా ఒక్కో పార్టీ ఒక్కో నినాదంతో ఓటర్లను అభ్యర్థించడం విశేషం.ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడానికి, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకోవడానికి జరిగే ఎన్నికలు ఇవి అంటూ రేవంత్ రెడ్డి ప్రచారం చేశారు. అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో తమ ప్రత్యర్థులైన బీజేపీ, బీఆర్ఎస్ విధానాలను ఎండగడుతూ జాతీయ స్థాయిలోనూ ఒక్కసారిగా పేరు తెచ్చుకున్నారు. ముఖ్యంగా రిజర్వేషన్ల విషయంలో మోదీ అండ్ కో ను ఇరుకున పెట్టడంలో రేవంత్ రెడ్డి సక్సెస్ అయ్యారు. రేవంత్ రెడ్డి దెబ్బతో బీజేపీ నేతలు నాలుకలు మడతపెట్టాల్సిన అగత్యం ఏర్పడిందని విమర్శకులు అంటున్నారు. . రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చొరవతోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రిజర్వేషన్లు దక్కి నేడు అనేక స్థాయిల్లోకి ఎదిగారు. కానీ రాజ్యాంగాన్ని మార్చేసి, రిజర్వేషన్లు లేని దేశంగా మార్చేయాలని బీజేపీ ప్రయత్నం చేస్తున్నది. ఆర్ఎస్ఎస్ రహస్య ఎజెండాను అమలు చేయాలని భావిస్తున్నది. ప్రపంచ దేశాలతో పోటీపడాల్సిన భారత్ ఇప్పుడు బీజేపీ కుట్రలకు బలి అవుతున్నది. అందుకే ప్రజలు వారి హక్కుల కోసం, దేశంలో ప్రజాస్వామ్యం కోసం 'ఇండియా' కూటమిని గెలిపించండి. తద్వారా కులగణనను దేశవ్యాప్తంగా చేపట్టి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను పెంచడానికి వీలు కలుగుతుంది" అని సీఎం రేవంత్‌రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఇవన్నీ సరిగ్గా ఓటర్లకు చేరితే తప్పకుండా కాంగ్రెస్ పార్టీకి మరోసారి రాష్ట్రంలో అత్యధిక స్థానాలు గెలిచే అవకాశం ఉంటుందని రాజకీయ పండితులు చెబుతున్నారుబీజేపీ తరపున కిషన్ రెడ్డి ఆ పార్టీ రాష్ట్ర చీఫ్ గా అన్నీ తానై చూసుకున్నారు. తెలంగాణ అభివృద్ధికి తమ పార్టీ కట్టుబడి ఉందని అంటున్నారు. తెలంగాణకు బీజేపీ ఏమిచ్చింది? ఎన్ని పథకాలు ఇక్కడ అమలవుతున్నాయి? మళ్లీ మోదీ ప్రభుత్వం వస్తే తెలంగాణకు తాము ఏం చేస్తామో చెబుతూ ప్రచారాన్ని హోరెత్తించారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు రావలసిన పెండింగ్ ప్రాజెక్టులన్నీ బీజేపీ ప్రభుత్వం మళ్లీ కేంద్రంలో వస్తే దక్కుతాయని..మోదీ పాలనతోనే దేశానికి రక్షణ అంటూ మూడో సారి మరో అవకాశం ఇవ్వాలని ఓటర్లను వేడుకుంటున్నారు. సహకార సమాఖ్య స్ఫూర్తితో అన్ని రాష్ట్రాల పురోగతి బీజేపీతోనే సాధ్యం. మా పార్టీ దేశ అభివృద్ధి, రక్షణ, దేశ భవిష్యత్తుతో పాటు ప్రజల ఎదుగుదల కోసం అంకితభావంతో పనిచేస్తుంది. అవినీతి రహిత పాలనతో ఉగ్రవాదం లేని భారత్‌గా తీర్చిదిద్దుతుంది. ప్రపంచంలో భారత్ గౌరవాన్ని పెంచడానికి మోదీ నాయకత్వం అవసరం. పేదవారి ఇండ్లలో మరుగుదొడ్ల నిర్మాణం మొదలు దేశానికి అవసరమైన మౌలిక సౌకర్యాలను కల్పించి చంద్రయాన్‌తో అంతర్జాతీయ స్థాయిలో సముచిత స్థానం దక్కింది. మాకు తెలంగాణలో ఈసారి డబుల్ డిజిట్ రావడం ఖాయం. ఇప్పటికే మేం సెలబ్రేషన్స్ మూడ్‌లో ఉన్నాం అని బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్‌రెడ్డి ప్రచారంర నిర్వహించారు. అంతేకాదు అగ్ర నేతలైన మోదీ, అమిత్ షా వంటి నేతల ప్రసంగాలతో తెలంగాణలో తమకు అత్యధిక మెజారిటీ వస్తుందనే ధీమాను కల్పించారు.ఈ ఎన్నికల తర్వాత అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కొత్తగా మార్పులు వస్తాయంటూ ప్రచారం సాగించారు కేసీఆర్. అసెంబ్లీ ఓటమి భారం నుంచి కోలుకుని మళ్లీ బీఆర్ఎస్ క్యాడర్ ను ఉత్సాహపరుస్తూ 16 రోజుల బస్సు యాత్రను విజయవంతంగా పూర్తిచేశారు కేసీఆర్. రానున్న కాలంలో ప్రాంతీయ పార్టీలకే జనం పట్టం కడతారని, జాతీయ పార్టీలు మళ్లీ తమ ఉనికి కోల్పోవడం ఖాయం అంటున్నారు కేసీఆర్. కేంద్రంలో ప్రాంతీయ పార్టీల కూటమిదే అధికారం. ప్రాంతీయ పార్టీలకు మద్దతు ఇచ్చేందుకు కాంగ్రెస్,



బీజేపీ క్యూ కట్టయే పరిస్థితులు రాబోతున్నాయి. ఎన్నికల తర్వాత ప్రాంతీయ శక్తుల ఐక్యతను పెంచే ప్రయత్నం చేస్తా. తెలంగాణలో మాకు 12–14 సీట్లు వచ్చే అవకాశమున్నది. తొమ్మిది చోట్ల కాంగ్రెస్‌కు థర్డ్ ప్లేస్. బీజేపీ సెకండ్ ప్లేస్‌లో ఉన్నా మాకు చాలా దూరంగా ఉన్నది. తెలంగాణకు, కేసీఆర్‌కు మధ్య ఎమోషనల్ బాండింగ్ ఉన్నది. పదవులను, రాజకీయ భవిష్యత్తును పణంగా పెట్టి తెలంగాణ కోసం కొట్లాడాను. ప్రజలకు కూడా ఇది తెలుసు. పదేండ్ల మా పాలనలో ప్రజలు అనుభవించిన ఫలాలు వారి కండ్ల ముందు ఉన్నాయికేంద్రంలో సంకీర్ణం తప్పదని?ఏ ఒక్క పార్టీకీ మెజారిటీ రాదంటూ అప్పుడు బీఆర్ఎస్ అభ్యర్థులు ఎక్కవ సంఖ్యలో గెలిస్తే కేంద్రంలో తమదే హవా అంటూ ప్రచారం కొనసాగించారు. అంతేకాదు రేవంత్ సర్కార్ ఎక్కవ కాలం ఉండదని జోస్యం చెబుతున్నారు.ఈ ఎన్నికలు మూడు పార్టీల కు ప్రతిష్ఠాత్మకంగా మారాయి. మెజార్టీ సీట్లు సాధించి రేవంత్ తన సమర్ధత నిరూపించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. బీజేపీ సైతం ఇక్కడే గురి పెట్టింది. కేసీఆర్ అంచనాలు ఏ మేర నిజం అవుతాయనేది కీలకంగా మారుతోంది. మారుతున్న లెక్కలతో ఎన్నికలు రాజకీయంగా ఉత్కంఠ పెంచుతున్నాయి. జనం అయితే ఓట్లేశారు. ఇక నేతల భవిత ఈవీఎంలలో నిక్షిప్తమై ఉంది. జూన్ 4 వరకూ ఫలితాల కోసం వేచి చూడాల్సిందే.

# యువకుడు ఆత్మహత్య

మేడ్చల్: ఉద్యోగం రావట్లేదని మనస్థాపం చెందిన వడ్లకొండ రంజిత్(24) అనే యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధి చెంగిచెర్ల లోని కనకదుర్గ కాలనీలో మే12న జరిగింది.రంజిత్ తల్లి భాగ్యమ్మ(48) మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఉద్యోగం రావట్లేదని మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్నట్లు పిర్యాదు చేశారు. ఈ నెల 11న కీసర పోలీస్ స్టేషన్ పరిధి కరీంగూడ చౌరస్తాలో 25 లక్షల హవాలా డబ్బు కేసులో ఇద్దరు కానిస్టేబుళ్లు సస్పెండ్ అయ్యారు. 25 లక్షల డబ్బును తరలిస్తున్న డబ్బుని సస్పెండ్ అయిన ఇద్దరు కానిస్టేబుల్ లకు వడ్లకొండ రంజిత్ సమాచారం ఇచ్చినట్లు సమాచారం. మరుసటి రోజే రంజిత్ ఆత్మహత్య చేసుకోవడం పలు అనుమానాలకు దారి తీస్తోంది.

# సర్వీస్ గన్‌తో కాల్చుకున్న సచిన్ టెండూల్కర్ సెక్యూర్టీ గార్డు



జల్గావ్: మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్‌కు భద్రత కల్పిస్తున్న దళంలోని స్టేట్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ జవాన్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. జామ్నేర్ పట్టణంలోని తన స్వంత ఇంట్లో అతను కాల్చుకున్నట్లు తెలుస్తోంది. బలవన్మరణానికి పాల్పడిన ఆ పోలీసును ప్రకాశ్ కాప్డేగా గుర్తించారు. తన పూర్వీకుల గ్రామానికి వెళ్లేందుకు అతను కొన్ని రోజుల నుంచి లీవ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. సర్వీస్ గన్‌తోనే తన మెడలో కాల్చుకున్నాడు.

అతని వెంట వయసు మళ్లిన పేరెంట్స్ ఉన్నారు. భార్య, ఇద్దరు పిల్లలు, ఓ సోదరుడు కూడా ఉన్నారు. బుధవారం రాత్రి 1.30 నిమిషాలకు అతను ఆత్మహత్య చేసుకున్నట్లు జామ్నేర్ పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ షిండే తెలిపారు. సూసైడ్ వెనుక ఉన్నకారణాలను కనుగునేందుకు పోలీసులు విచారణ చేపడుతున్నారు. వ్యక్తిగత కారణాల వల్ల ఆ జవాన్ బలవన్మరణానికి పాల్పడినట్లు ప్రాథమిక విచారణ ద్వారా గుర్తించారు. కాప్డే మృతదేహానికి అటాప్సీ చేస్తున్నారు. వీవీఐపీకి సెక్యూర్టీ కల్పిస్తున్న వ్యక్తి ఆత్మహత్య చేసుకోవడం వల్ల ఎస్ఆర్పీఎఫ్ వ్యక్తిగతంగా ఈ కేసును దర్యాప్తు చేయనున్నది.

# ఆరెంజ్‌లను ఆరెంజ్‌లతోనే పోల్చాలి.. యాపిల్‌తో ఆరెంజ్‌లను పోల్చొద్దు! గంభీర్ కీలక వ్యాఖ్యలు



ఐపీఎల్ 2024లో ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్స్ చేరకుండానే నిష్క్రమిస్తున్న విషయం తెలిసిందే. ముంబై ఇప్పటి వరకు ఆడిన 13 మ్యాచుల్లో కేవలం నాలుగు విజయాలను మాత్రమే నమోదు చేసి.. 9 పరాజయాలతో మూల్యం చెల్లించుకుంది. మే 17న లక్నోతో లీగ్ చివరి మ్యాచ్ ఆడి.. ఇంటిదారి పడుతుంది. లీగ్ ఆరంభం నుంచే కెప్టెన్ హార్దిక్ పాండ్యాపై విమర్శలు వస్తున్నాయి. అభిమానులతో పాటు మాజీలు ముంబై సారథి హార్దిక్‌ను ఎగతాళి చేయడం. అతడి వ్యక్తిగత ప్రదర్శనను విమర్శించడంపై టీమిండియా మాజీ ఓపెనర్ గౌతమ్ గంభీర్ అసహనం వ్యక్తం చేశాడు.


హార్దిక్ పాండ్యా సారథ్యంపై మిస్టర్ 360 ఏబీ డివిలియర్స్, ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ కెవిన్ పీటర్సన్ ఘాటుగా స్పందించిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఏబీడీ ఘాటు వ్యాఖ్యలపై గౌతమ్ గంభీర్ కౌంటర్ వేశాడు. ఆరెంజ్‌లను ఆరెంజ్‌లతోనే పోల్చాలని, యాపిల్‌తో ఆరెంజ్‌లను పోల్చొద్దని గౌతీ కీలక వ్యాఖ్యలు చేశాడు. స్పోర్ట్స్ కీడాలో గంభీర్ మాట్లాడుతూ'ఏబీ డివిలియర్స్, కెవిన్ పీటర్సన్ కెప్టెన్‌లుగా ఉన్నప్పుడు ఎలాంటి ప్రదర్శన చేశారు. ఏబీడీ, కెవిన్ గొప్పగా ఏమీ ఆడలేదు. వారి గణంకాలను మీరు ఓసారి పరిశీలించండి. ఒక్కసారి కూడా టైటిల్ నెగ్గిన కెప్టెన్లు కాదు వారిద్దరు' అని అన్నాడు. 'ఏబీ డివిలియర్స్, కెవిన్ పీటర్సన్‌లను ఇతర కెప్టెన్‌లతో పోలిస్తే.. పరిస్థితి దారుణంగా ఉంటుంది. వ్యక్తిగత స్కోర్లతో డివిలియర్స్ కప్‌ను గెలిపించిన సందర్భాలు లేవు. పీటర్సన్ కూడా అంతే. హార్దిక్ పాండ్యాకు అలాంటి పరిస్థితి లేదు. గుజరాత్ టైటాన్స్ జట్టును అతడు విజేతగా నిలిపాడు. కాబట్టి మీరు ఆరెంజ్‌లను ఆరెంజ్‌లతోనే పోల్చాలి. యాపిల్‌తో ఆరెంజ్‌లను పోల్చకూడదు. ఇకనైనా హార్దిక్‌ను ఎగతాళి చేయడం, విమర్శించడం ఆపేస్తే మంచిది' అని గంభీర్ ఘాటుగా బదులిచ్చాడు.

# నేను ఆడుంటే ప్లేఆఫ్స్‌కు వెళ్లేవాళ్లం.. పంత్ ఆసక్తికర వ్యాఖ్యలు!




ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ రిషబ్ పంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తాను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్‌లో ఆడుంటే.. ఢిల్లీ ప్లేఆఫ్స్‌కు చేరేదన్నాడు. తన వల్లే ఢిల్లీ గెలుస్తుందని కాదని, ఇంకాస్త మెరుగైన అవకాశాలు ఉండేవని చెబుతున్నా అన్నాడు. ఐపీఎల్ 2024లో మూడుసార్లు స్లో ఓవర్ రేట్ నమోదు చేసినందుకు పంత్‌పై ఒక మ్యాచ్ నిషేధం పడింది. దీంతో బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో అతడు ఆడలేదు. ఆ మ్యాచ్‌లో అక్షర్ పటేల్ ఢిల్లీ జట్టుకు సారథ్యం వహించాడు. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ 47 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఐపీఎల్ 17వ సీజన్‌లో తన చివరి లీగ్ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టుపై ఢిల్లీ క్యాపిటల్స్ గెలిచింది. లక్నోను చిత్తు చేసిన ఢిల్లీ.. 14 పాయింట్లతో ప్రస్తుతం పట్టికలో ఐదో స్థానంలో కొనసాగుతోంది. చెన్నై సూపర్ కింగ్స్, సన్ రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తమ చివరి మ్యాచుల్లో ఘోరంగా ఓడితేనే ఢిల్లీకి ప్లేఆఫ్స్‌కు చేరేందుకు అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో లక్నో మ్యాచ్ అనంతరం పంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'మా ప్లేఆఫ్స్ అవకాశాలు ఇంకా సజీవంగా ఉన్నాయి. ఒకవేళ బెంగళూరుతో మ్యాచ్‌లో నేను ఆడుంటే.. నాకౌట్‌కు చేరేవాళ్లమేమో. అంటే నా వల్లే ఢిల్లీ టీమ్ గెలుస్తుందని కాదు. ఇంకాస్త మెరుగైన అవకాశాలు ఉండేవని అంటున్నా. బెంగళూరు మ్యాచ్‌లో ఓడిపోవడం మా పరిస్థితిని సంక్లిష్టంగా మార్చింది. ఆ మ్యాచ్‌లో మా ప్లేయర్స్ అద్భుతంగానే పోరాడారు. కానీ పరాజయం తప్పలేదు. లక్నోను ఓడించి రేసులోకి వచ్చాం. ఇక ఆ దేవుడి చేతుల్లోనే అంతా ఉంది' అని రిషబ్ పంత్ అన్నాడు. కోల్‌కతా, రాజస్థాన్ ఇప్పటికే ప్లేఆఫ్స్ చేరగా.. మిగిలిన ఎండు స్థానాల కోసం ఐదు టీమ్స్ పోటీ పడుతున్నాయి.

# DC VS LSG మ్యాచ్.. ఎవ్వరూ గమనించని సీన్! రాహుల్ ఔట్.. లక్నో ఓనర్ ఏం చేశాడో చూడండి!



ఐపీఎల్ 2024లో భాగంగా కొద్ది రోజుల క్రితం సన్ రైజర్స్ తో జరిగిన మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్ దారుణంగా ఓడిపోయిన సంగతి తెలిసిందే. మ్యాచ్ ఓడిపోవడంతో..

లక్నో ఓనర్ సంజీవ్ గోయెంకా కెప్టెన్ కేఎల్ రాహుల్ ను గ్రౌండ్ లోనే తిట్టాడు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ కావడంతో.. గోయెంకాపై విమర్శలు గుప్పించారు మాజీ ప్లేయర్లు, నెటిజన్లు. కాగా.. తాజాగా నిన్న ఢిల్లీతో జరిగిన మ్యాచ్ లో 19 పరుగుల తేడాతో లక్నో పరాజయం పాలైంది. అయితే ఈ మ్యాచ్ లో కేఎల్ రాహుల్(5) మరోసారి నిరాశపరిచాడు. రాహుల్ అవుట్ అయినప్పుడు లక్నో ఓనర్ ఇచ్చిన రియాక్షన్ ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారింది.

లక్నో ఓనర్ సంజీవ్ గోయెంకా-కెప్టెన్ కేఎల్ రాహుల్ మధ్య జరిగిన సంఘటన గురించి మనకు తెలియనిది కాదు. సన్ రైజర్స్ తో మ్యాచ్ ఓడిపోవడంతో.. గ్రౌండ్ లోనే రాహుల్ ను తిట్టాడు గోయెంకా. దీంతో అతడిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. అయితే ఏమనుకున్నాడో ఏమో గానీ.. ఆ తర్వాత రాహుల్ ను ఇంటికి డిన్నర్ కి పిలిచి బుజ్జగించినట్లున్నాడు గోయెంకా. ఇదంతా కాసేపు పక్కనపెడితే.. తాజాగా ఢిల్లీతో జరిగిన మ్యాచ్ లో రాహుల్ 5 పరుగులకే పెవిలియన్ చేరి తన పూర్ ఫామ్ ను కొనసాగించాడు. ఇషాంత్ బౌలింగ్ లో తొలి ఓవర్ లోనే ఔట్ అయ్యాడు. రాహుల్ ఔట్ కాగానే లక్నో ఓనర్ చిరునవ్వులు చిందించాడు. ఇందుకు సంబంధించిన పిక్స్ నెట్టింట వైరల్ గా మారాయి. దాంతో సొంత టీమ్ కెప్టెన్ అవుట్ అయితే నవ్వడం ఏంటి? అంటూ నెటిజన్స్ ప్రశ్నిస్తున్నారు. దాంతో రాహుల్ పై గోయెంకాకు ఇంకా కోపం తగ్గలేదని తెలుస్తోంది అంటూ మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ నిర్ణీత 20 ఓవర్లకు 4 వికెట్ల నష్టానికి 208 పరుగుల భారీ స్కోర్ చేసింది. అభిషేక్ పోరెల్(58), ట్రిస్టన్ స్టబ్స్(57లి) సంచలన ఇన్నింగ్స్ లు ఆడారు. వారికి తోడు పై హెూప్(38), కెప్టెన్ పంత్(33) రన్స్ తో రాణించారు. అనంతరం 209 పరుగుల టార్గెట్ తో బ్యాటింగ్ కు దిగిన లక్నో 20 ఓవర్లకు 9 వికెట్లకు 189 రన్స్ చేసి 19 పరుగుల తేడాతో ఓడిపోయింది. మరి రాహుల్ అవుట్ పై లక్నో ఓనర్ స్పందించిన తీరుపై మీ అభిప్రాయాలను కామెంట్స్ రూపంలో తెలియజేయండి.

# నన్ను చూస్తే నీకు నవ్వొస్తుందా పంత్..! వెళ్లి కూర్చో.. లేదంటే బ్యాట్‌తో కొడతా : విరాట్ కోహ్లి



పరుగుల యంత్రం రికార్డుల రారాజు విరాట్ కోహ్లి మైదానంలో ఎలా ఉంటాడో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. రిషబ్ పంత్ మాత్రం పరిస్థితులతో దాదాపుగా సంబంధం లేకుండా చాలా సరదాగానే కనిపిస్తుంటాడు. ఇక టీమ్ఇండియా తరుపున కలిసిన ఆడుతున్న పంత్, కోహ్లిల మధ్య చాలా చక్కని స్నేహ బంధం ఉంది. ఐపీఎల్‌లోనూ ఇది కనిపిస్తూనే ఉంటుంది. ఆదివారం (మే 12న) చిన్నస్వామి వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో ఢిల్లీ క్యాపిటల్స్ తలపడింది. ఈ మ్యాచ్‌లో ఆర్‌సీబీ మొదట బ్యాటింగ్ చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేసింది. బెంగళూరు బ్యాటర్లలో రజత్ పాటిదార్ (32 బంతుల్లో 52), విల్ జాక్స్ (29 బంతుల్లో 41), కామెరూన్ గ్రీన్ (24 బంతుల్లో 32), విరాట్ కోహ్లి (13 బంతుల్లో 27) లు రాణించారు. లక్ష్య ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ 19.1 ఓవర్లలో 140 పరుగులకే కుప్పకూలింది. దీంతో ఆర్‌సీబీ 47 పరుగుల తేడాతో విజయం సాధించింది.

స్లో ఓవర్ కారణంగా ఓ మ్యాచ్ నిషేధం పడడంతో ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అయిన రిషబ్ పంత్ ఈ మ్యాచ్‌లో ఆడలేదు. కాగా.. ఈ మ్యాచ్‌లో ఓ సరదా సన్నివేశం చోటు చేసుకుంది. ఆర్‌సీబీ ఇన్నింగ్స్ సందర్భంగా విరాట్ కోహ్లి బ్యాటింగ్ చేస్తున్న సమయంలో డ్రెస్సింగ్ రూమ్ వద్ద ఉన్న పంత్ బాల్కానీలోకి వచ్చి కోహ్లి చూస్తూ నవ్వుతూ ఉన్నాడు. దీన్ని గమనించిన కోహ్లి కాస్త కోపాన్ని ప్రదర్శిస్తూ నవ్వడం ఆపి వెళ్లి కూర్చో.. లేదంటే బ్యాట్‌తో కొడతా అన్నట్లు సైగ చేశాడు. వెంటనే పంత్ వెళ్లి కూర్చోన్నాడు. తరువాత తాను కూర్చుకున్నట్లుగా సైగ చేశాడు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై నెటిజన్లు సరదాగా కామెంట్లు చేస్తున్నారు. వద్దు కోహ్లి భయ్యా.. ఇప్పటికే సంవత్సరం దాటిపోటింది.. పంత్‌ను ప్రపంచకప్ ఆడనివ్వు అని అంటున్నారు.

రోడ్డు ప్రమాదం కారణంగా 16 నెలలు టీమ్ఇండియాకు దూరంగా ఉన్న పంత్ టీ20 ప్రపంచకప్‌కు ఎంపికైన సంగతి తెలిసిందే. విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ వంటి సీనియర్ ఆటగాళ్లకు ఇదే చివరి టీ20 ప్రపంచకప్ అని ప్రచారం జరుగుతోంది. దీంతో ఎలాగైనా సరే పొట్టి ప్రపంచకప్‌లో భారత్ విజయం సాధించాలని సగటు భారత క్రికెట్ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

# గెలిచినా.. ఢిల్లీకి కష్టమే..

### ఓటమితో లక్నో ఆశలూ ఆవిరి



న్యూఢిల్లీ: ప్లే-ఆఫ్‌కు చేరడం కష్టమే అయినా.. చివరి మ్యాచ్‌లో ఢిల్లీ గెలిచి చిగురాశలతో మిగతాజట్ల ఫలితాలకు వేచిచూస్తోంది. లక్నో సూపర్ జెయింట్స్‌తో మంగళవారం జరిగిన తన చివరి లీగ్ మ్యాచ్‌లో ఢిల్లీ 19 పరుగులు తేడాతో గెలిచి ఈ సీజన్‌లో 7వ విజయాన్ని సొంతం చేసుకుంది. దీంతో మొత్తంగా 14 మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న ఢిల్లీ 14పాయింట్లతో ప్రస్తుతానికి పట్టికలో ఐదో స్థానంలో నిలిచింది. ఇప్పటికే 14 పాయింట్లు సాధించిన జట్లతో పోటీపడినా ఢిల్లీ (-0.482) రన్‌రేట్ అన్ని జట్లకంటే తక్కువగా ఉంది. పైగా మరికొన్ని జట్లుకు 14 పాయింట్లు సాధించే అవకాశం ఉండటంతో ఢిల్లీ ప్లేఆఫ్ ఆశలు వదులుకోవాల్సిందే. మరోవైపు ఓడిన లక్నో జట్టు ప్రస్తుతం 12 పాయింట్లతో 7వ స్థానంలో ఉంది. ఈ జట్టుకు మరొక మ్యాచ్ మాత్రమే మిగిలి ఉంది. చివరిమ్యాచ్‌లో విజయం సాధించినా ప్రస్తుత రన్‌రేట్‌తో లక్నో కూడా ప్లేఆఫ్‌కు చేరడం అసాధ్యం.

మంగళవారం మ్యాచ్‌లో ఢిల్లీ విధించిన 209 పరుగుల ఛేధనలో లక్నో పోరాడినా ఫలితం సాధించలేకపోయింది. 20 ఓవర్లు ముగిసే సరికి 9 వికెట్ల నష్టానికి 189 పరుగులు మాత్రమే సాధించింది. ఛేధనలో ఢిల్లీ ఓపెనర్లు డికాక్, కెఎల రాహుల్‌తో పాటు, స్టోయిన్స్, దీపక్ హూడా తీవ్రంగా నిరాశపర్చారు. దీంతో 4 వికెట్ల నష్టానికి 44 పరుగులు మాత్రమే చేసింది. అయితే ఈ దశలో పూరన్ (61 పరుగులు) దాటిగా ఆడటంలో లక్నో రేసులోకి వచ్చింది. ఈ తరువాత అర్షద్ ఖాన్ (58 నాటౌట్) జట్టును గెలిపించడానికి ప్రయత్నించాడు. దీంతో చివరిలో ఓవర్‌లో విజయం కోసం 23 పరుగులు చేయాలి ఈ స్థితిలో రషిక్ సలాన్ కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి కేవలం మూడు పరుగులు మాత్రమే ఇచ్చాడు. దీంతో లక్నోకు ఓటమి తప్పలేదు. మూడు కీలక వికెట్లు తీసిన ఢిల్లీ బౌలర్ ఇశాంత్ శర్మకు ప్లేయర్ ఆఫ్ మ్యాచ్ అవార్డు లభించింది.

మంగళవారం మ్యాచ్‌లో టాస్ ఓడిన ఢిల్లీ క్యాపిటల్స్‌లో బ్యాటర్లు కదం తొక్కారు. ఓపెనర్ అభిషేక్ పోరెల్, మిడిలార్డర్ బ్యాటర్ ట్రిస్టన్ స్టబ్స్ అర్ధసెంచరీలతో రాణించారు. దీంతో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4వికెట్ల నష్టానికి 208పరుగుల భారీస్కోర్ నమోదు చేసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు శు భారంభం దక్కలేదు. ఫ్రేజర్(0) రెండో బంతికే డకౌట్ కావడంతో ఢిల్లీ కష్టాలతోనే ఇన్నింగ్స్‌ను ప్రారంభించింది. జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్ డకౌటైనా.. మరో ఓపెనర్ అభిషేక్ పొరెల్(58) బౌండరీలతో విరుచుకుపడ్డాడు. ఈ సీజన్‌లో రెండో అర్ధ సెంచరీ నమోదు చేశాడు. అయితే.. నవీన్ ఉల్ హక్ బౌలింగ్‌లో భారీ షాట్ ఆడి బౌండరీ వద్ద పూరన్ చేతికి దొరికాడు. ఆ తర్వాత షారు హూప్(38) అండగా పొరెల్ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. బౌలర్ మారినా బంతి లక్ష్యం బౌండరీయే అన్నట్టుగా చిచ్చరపిడుగు చెలరేగాడు. హెూప్ సైతం ధనాధన్ ఇన్నింగ్స్‌తో రాణించడంతో వీరిద్దరూ రెండో వికెట్‌కు 92 పరుగులు జోడించారు. ప్రమాదకరంగా మారుతున్న ఈ ద్వయాన్ని బిష్ణోరు విడదీశాడు. హూప్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన కెప్టెన్ రిషభ్ పంత్(33) ఆచితూచి ఆడాడు. ఆ తర్వాత క్రీజ్‌లో నిలదొక్కుకున్నాక బ్యాట్ ఝుళిపించాడు. 23బంతుల్లో 5ఫోర్లు సాయంతో 33పరుగులు చేసి నవీన్-ఉల్-హక్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. చివర్లో స్టబ్స్(57నాటౌట్‌బీ 25బంతుల్లో 3ఫోర్లు, 4సిక్సర్లు), అక్షర్ పటేల్(14నాటౌట్) రాణించడంతో ఢిల్లీ జట్టు భారీస్కోర్ నమోదు చేసింది. ఈ సీజన్‌లో ఢిల్లీ జట్టుకు ఇదే ఆఖరి మ్యాచ్ కాగా.. ఆ జట్టు 12పాయింట్లతో 6వ స్థానంలో కొనసాగుతోంది. లక్నో బౌలర్లు నవీన్-ఉల్ హక్‌కు రెండు, బిష్ణోరు, ఆర్షాద్ ఖాన్‌లకు ఒక్కో వికెట్ దక్కాయి.

**స్కోర్‌బోర్డు**

ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్: ఫ్రేజర్ (సి)నవీన్-ఉల్-హక్ (బి)ఆర్షాద్ ఖాన్ 0, అభిషేక్ పోరెల్ (సి)పూరన్ (బి)నవీన్-ఉల్-హక్ 58, హెూప్ (సి)రాహుల్ (బి)రవి బిష్ణోరు 38, రిషబ్ పంత్ (సి)దీపక్ హుడా (బి)నవీన్-ఉల్-హక్ 33, స్టబ్స్ (నాటౌట్) 57, అక్షర్ పటేల్ (నాటౌట్) 14, అదనం 8, (20 ఓవర్లలో 4వికెట్ల నష్టానికి) 208పరుగులు.

వికెట్ల పతనం: 1/2, 2/94, 3/111, 4/158

బౌలింగ్: ఆర్షాద్ ఖాన్ 3-0-45-1, మొహిసిన్ ఖాన్ 4-0-29-0, యుధ్‌వీర్ సింగ్ 2-0-28-0, నవీన్-ఉల్-హక్ 4-0-51-2, రవి బిష్ణోరు 4-0-26-1, కృనాల్ పాండ్య 2-0-20-0, దీపక్ హుడా 1-0-9-0

# సెమీస్ రిజర్వు డేలకు ఐసీసీ 'నో'

- వర్షంతో రద్దయితే రన్‌రేట్ ప్రాతిపదికన
- టై అయితే సూపర్ ఓవర్‌తో ఫలితం
- టి20 ప్రపంచకప్




దుబాయ్: వెస్టిండీస్, అమెరికా వేదికలుగా జరిగే టి20 ప్రపంచకప్ సెమీఫైనల్ మ్యాచ్‌లపై అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) స్పష్టతనిచ్చింది. రెండు సెమీఫైనల్ మ్యాచ్‌లకు రిజర్వు డేలను కేటాయించడం లేదని స్పష్టం చేసింది. అనివార్య కారణాలవల్ల సెమీఫైనల్స్ మ్యాచ్‌లు నిలిచిపోతే అవసరమైతే 250 నిమిషాలు (సుమారు 4గంటలు) తర్వాత అయిన మ్యాచ్‌ను కొనసాగిస్తామని తెలిపింది. అంతేగాని సెమీస్ మ్యాచ్‌లను మరుసటిరోజుకు వాయిదా వేసే ప్రసక్తి లేదని పేర్కొంది. మ్యాచ్‌లను మరుసటిరోజుకు వాయిదా వేయడం వల్ల ఫైనల్లో ఆడే ఆటగాళు ఇబ్బందులు పడతారని తెలిపింది. సెమీస్ ముగిసిన మరుసటిరోజే ఆ జట్టు ఫైనల్ మ్యాచ్ ఆడాల్సి ఉంటుందని అందువల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఒకవేళ సెమీస్ మ్యాచ్ టై అయిన పక్షంలో నిబంధనల ప్రకారం సూపర్ ఓవర్ ద్వారా ఫలితాన్ని నిర్ణయిస్తామని, వర్షం కారణంగా మ్యాచ్ పూర్తిగా రద్దయిన పక్షంలో రెండో లీగ్ పోటీలు ముగిసిన తర్వాత మెరుగైన రన్‌రేట్ కలిగి మొదటిస్థానంలో ఉన్న జట్టు ఫైనల్‌కు చేరందని ఆ ప్రకటనలో తెలిపింది. ఐసిసి టి20 ప్రపంచకప్ సెమీఫైనల్స్ జూన్ 27న ట్రినిడాడ్, గయానా వేదికలుగా జరగనున్నాయి. జూన్ 28న ట్రావెల్ డేగా, 29న ఫైనల్ మ్యాచ్ జరగనున్నట్లు ఐసిసి తెలిసింది.

# హెచ్‌సీఏ ఎథిక్స్ ఆఫీసర్‌గా రిటైర్డ్ జడ్జి ఈశ్వరయ్య

హెచ్‌సీఏ ఎథిక్స్ ఆఫీసర్‌గా రిటైర్డ్ జడ్జి ఈశ్వరయ్యహైదరాబాద్ : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఎథిక్స్ ఆఫీసర్‌గా విశ్రాంత న్యాయమూర్తి ఈశ్వరయ్య నియమితులయ్యారు. మంగళవారం ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఆయన అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. హెచ్‌సీఏ సెక్రటరీ దేవ్‌రాజ్, ఉపాధ్యక్షుడు దల్జీత్ సింగ్, జాయింట్ సెక్రటరీ బసవరాజు, ట్రెజరర్ సీజే శ్రీనివాస్ రావు, సిఈఓ సునీల్ కంటే, రిటైర్డ్ జడ్జి ఈశ్వరయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**